జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 05 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 120 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ప్రథమ - 07:40:49 వరకు నక్షత్రంపూర్వాషాఢ - 06:52:06 వరకు కరణంకౌలవ - 07:40:49 వరకు, తైతిల - 20:42:27 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 16:03:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**కనీస మద్దతు ధర 13 శాతం మేర పెంపు**

న్యూఢిల్లీ,జూలై4(ప్రజాజ్యోతి): ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉల్లి కనీస మద్దతు ధరను 13 శాతం మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాలు ఉల్లి ధర రూ.1,875 నుంచి రూ.2,125కు పెరిగింది. ఉల్లి సేకరణను పెంచేందుకు, రైతులకు

మిగతా 2లో..

## యువతకు కండరాలు పెంచే స్టెరాయిడ్స్

**అక్రమంగా ఇంజక్షన్లు విక్రయిస్తున్న ముఠా వలపన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు**

హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): క్షణాల్లో కండరాలు పెంచుకోవాలనే యువత ఆకాంక్షను ఆసరాగా చేసుకుని అక్రమంగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు

మిగతా 2లో..

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ




జయపుర,జులై4(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు

మిగతా 12 లో..



# మిడ్జిల్‌లో నాటిన మొక్క.. మహావృక్షమైంది

**పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం**

- పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు
- పాలమూరు బిడ్డలు పార పట్టగలరు.. పాలన చేయగలరు
- మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది
- మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే
- బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- ఆ కుటుంబాలకు వేల ఎకరాలు, ఫామ్‌హౌజ్‌లు ఎలావచ్చాయి
- మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సీఎం రేవంత్ రెడ్డి



మహబూబ్‌నగర్,జూలై4(ప్రజాజ్యోతి): ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహావృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్ నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి.

మిగతా 2 లో..

## ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటా

**20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై రేవత్ భావోద్వేగ పోస్ట్**

హైదరాబాద్,జులై4(ప్రజాజ్యోతి): ఇరవై ఏళ్ల రాజకీయ ప్రస్థానం తన జీవితంలో ప్రత్యేక అధ్యాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తన రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం గురించి ఎక్స్‌లో భావోద్వేగ పోస్ట్ చేశారు. ఈ 20వసంతాల ప్రయాణం ఎన్నో విజయాలు, మరెన్నో సవాళ్లు... ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం...అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలతోనే తన అనుబంధాన్ని కొనసాగించినట్లు తెలిపారు. మిడ్జిల్‌లో సాధారణ రాజకీయ కార్యకర్తగా ప్రారంభమైన తన

మిగతా 2 లో..

## జూలై 20నుంచి సమావేశాలు

**పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్రమంత్రి రిజిజు**



న్యూఢిల్లీ,జులై4(ప్రజాజ్యోతి): పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన

మిగతా 12 లో..

## మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ

**పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి చంద్రిమా రాజీనామా**



కోల్‌కతా,జూలై4(ప్రజాజ్యోతి): తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్

మిగతా 12 లో..

## అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

- క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు
- ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి
- అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డ్‌బుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో

మిగతా 2 లో..

## అయోధ్య విరాళాల చోరీతో దిద్దుబాటు చర్యలు

- ఇకనుంచి లెక్కింపులో కఠిన నిబంధనలు
- లెక్కింపు సిబ్బందికి సెల్‌ఫోన్ల నిషేధం
- జేబులు లేని దుస్తులు వేసుకునేలా ఆదేశాలు
- నిరంతరం సిసి టివిల పర్యవేక్షణలో నేలపై లెక్కింపు



అయోధ్య,జూలై4(ప్రజాజ్యోతి): అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విరాళాల లెక్కింపు వ్యవస్థలో కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. విరాళాల లెక్కింపు వ్యవస్థలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. విరాళాలు లెక్కించే సమయంలో సిబ్బంది మొబైల్ ఫోన్లు, కెమెరాలు, బ్యాగులు, ఇతర వ్యక్తిగత వస్తువులు ఉపయోగించడంపై పూర్తి స్థాయిలో నిషేధం విధించింది. టేబుళ్లు, కుర్చీల దగ్గర

మిగతా 2 లో..

## బద్రీనాథ్ ఆలయంలో ఆర్థిక అవకతవకలు

- అవకతవకలపై భైరవ సేన సంస్థ ఆరోపణలు
- అంతర్గత విచారణకు ఆదేశించిన ఆలయ కమిటీ

డెహ్రాడూన్,జులై4(ప్రజాజ్యోతి): అయోధ్య రామ మందిరంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా బద్రీనాథ్ ధామ్‌లోనూ ఇలాంటి పుకార్లు జోరందుకున్నాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బద్రీనాథ్–కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అంతర్గత విచారణకు ఆదేశించింది. ఈ మేరకు బీకేటీసీ ప్రెసిడెంట్ హేమంత్ ద్వివేది మాట్లాడుతూ.. 'నిధుల దుర్వినియోగం జరిగిందంటూ సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు వెల్లువెత్తున్నందున విచారణ కమిటీ

మిగతా 2 లో..

## కవితకు ఎన్నికల సంఘం షాక్

- టీఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకోవాలని నోటీస్
- అలాంటి ప్రసక్తి లేదంటూ స్పష్టం చేసిన కవిత
- అవసరమైతే సుప్రీంను ఆశ్రయిస్తామని వెల్లడి




హైదరాబాద్,జులై4(ప్రజాజ్యోతి): కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని

మిగతా 12 లో..

# సంపాదకీయం

## సర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలే సహకరించాలి!

సర్ ప్రక్రియతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు కంగారు పడుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న మద్దతుదారుల ఓట్లు పోతాయన్న భావనలో ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రావారిలో చాలామందికి తెలంగాణలో ఓటు ఉంది. దీనిపై వారు ఆందోళన చెందుతున్నారు. రెండు ఓట్లు ఉంటే తొలగించడం ఖాయం. అలాగే హైదరాబాద్,విజయవాడ లాంటి తదితర పట్టణాల్లో ఉన్నవారికి కూడా అటు సొంతూళ్లు, ఇక్కడా ఓట్లు ఉన్నాయి. వీటిని తొలగిస్తే ఎలా అన్న ఆందోళనలో ఉన్నారు. అన్నింటికి మించి పాతబస్తీ లోనే ఎక్కువ గందరగోళం కనిపిస్తోంది. ఇక్కడ తిష్టవేసిన రోహింగ్యాలతో పాటు, ఇతర దేశాల వారిని గుర్తించడం కొంచెం కష్టమే. ఇకపోతే అధికారులు రోజువారీ సమీక్ష చేస్తూ సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి పొరపాట్లు రాలేదు. నకిలీ ఓట్లను నిరోధించేందుకు పక్కాగా ఓ వ్యవస్థ అంటూ లేదు. ఆధార్, పాన్ కార్డులకు పర్మినెంట్ నంబర్ ఉంటోంది. కానీ ఓటుకు అలాంటిదేమీ లేదు. అలాంటి పక్కా వ్యవస్త ఉంటే తప్ప ఎన్నిసార్లు సర్ ప్రక్రియ చేపట్టినా నకిలీ ఓట్లు తొలగింపు అసాధ్యమే. ఇకపోతే ఇల్లుమారిన లేదా, చనిపోయిన వారి ఓట్లను ఎలా తొలగిస్తారన్నది కూడా ప్రశ్నే. ఇదిలావుంటే అన్ని రాజకీయ పార్టీలు సమావేశాలు పెట్టి తమ కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిపోకుండా చూడాలని జాగ్రత్తలు చెబుతున్నాయి. అందుకు బూత్‌లెవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. ఓ వైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే సమావేశాలు కొనసాగుతున్నాయి. దీనిని బట్టి రాజకీయ పార్టీల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. నకిలీ ఓట్లను తొలగించే విధానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సర్ ద్వారా గత కొన్నేళ్లుగా సంస్కరిస్తోంది. ఇది కొత్తగా బిజెపి ఏలుబడిలో తీసుకువచ్చిందేమీ కాదు. గతంలో యూపిఎ హయాంలోనూ సర్ ప్రక్రియ సాగింది. అయితే అప్పట్లో తూతమంత్రంగా సాగడంతో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. 'సర్' పక్రియ చట్టబద్ధమేనని, కానీ వాటి కోసం అవలంబించే పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం అన్ని రాజకీయ పార్టీలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి హితవు చెప్పింది. ఓటు హక్కు ఒకటే యువత భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు ఉన్న ఏకైక ఆయుధమని నమ్ముతుంటాం. ఓటు ఉంటేనే నేతలు ఉంటారు. అధికారం ఉంటుంది. అందుకే ఓట్ల కోసం అభ్యర్థులు, పార్టీలు డబ్బులు విరజిమ్మడం ద్వారా అధికార పీఠం దక్కించుకునేందుకు నానా గడ్డీ కరుస్తుంటారు. ఇప్పుడు సర్ ప్రక్రియ ద్వారా తమవారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడడం ఇందులో భాగమే.ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యం చొరబడిన తరవాత ప్రజాస్వామ్యం ఇప్పుడు వికటిస్తున్నది. ఈ పరిస్థితుల్లో 'ఓటు' దుర్వినియోగం అవుతోంది. డబ్బులు పెట్టి ఓట్లు కొనసడం అలవాటు చేసుకున్నారు. దొంగ ఓట్లతో జాతర నడిపిస్తున్నారు. స్థానికంగా లేని వారికి ఓటు హక్కు కల్పించడం, ఆ ఓటును ఎవరో వేసేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సర్' పేరుతో అసలుసిసలు ఓటర్లను జాబితాలోంచి తీసేస్తున్నారన్న ఆరోపణల మధ్య రాజకీయ పార్టీలు ఓట్లను దక్కించుకునేందుకు జాగ్రత్త పడుతున్నాయి. బీహార్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, తదితర రాష్ట్రాలకు సర్ ప్రక్రియ పూర్తయిన తరవాతనే ఎన్నికలు జరిగాయి. కొన్ని చోట్ల ప్రభుత్వాలు మారడంతో ఓట్లను తొలగిస్తున్నారన్న ప్రచారం చేపట్టారు. ఇంత ప్రక్షాళన జరిగినా కొన్ని చోట్ల అక్రమంగా తమ ఓట్లు తొలగించారన్న ఆవేదనలు వినిపిస్తూనే ఉన్నాయి. సాధారణ పౌరులెవరికీ 'సర్' పట్ల ఎలాంటి అసంతృప్తి లేదు. ఈ పక్రియలో ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందిన ఓటర్లు కూడా ఇప్పుడు ఒక్కక్కరూ ఆందోళన చెందుతున్నారు. ఏ వ్యవస్థలో అయినా లోపభూయిష్టమైన విధానాలకు చెక్ పెట్టాల్సిందే. ఓటు ఉన్నవారు నిర్భయమంగా ఉండాల్సిందే. ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు. ఎన్నికల సంఘం కూడా అలాంటి వారిని ఎక్కడా తప్పు పట్టడం లేదు. జాబితాలో తొలగించడం లేదు. అవగాహన లేనివారు మాత్రమే ఆందోళనతో అయోమయంలో పడిపోతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ఎంతో విశ్వసనీయత కలిగి ఉండటం అవసరం. రెండు ఓట్లు, ఇక్కడ లేని వారి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగించేందుకు ఇసికి రాజకీయ పార్టీలు సహకరిస్తే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. కానీ రాజకీయా పార్టీలు అలా చేయడం లేదు. రాజకీయ పార్టీల చర్యలు ఓటర్లలోనూ గందరగోళంలఅఓ పడేసేలా ఉంటోంది. ఓట్లు పోతాయంటూ చేస్తున్న హెచ్చరికలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు తమ ఓటు ఎక్కడ పోతుందో అన్న ఆందోళన చెందుతున్నారు. శాశ్వతంగా ఒకే ప్రాంతంలో నివసించే వారిఓట్ల జోలికి ఇసి వెళ్లడం లేదు. కొన్ని చోట్ల తాము వెళ్లినపుడు ఓటర్లు అక్కడ లేకపోవడం, తగిన కారణాలు చూపక పోవడంతో తొలగించడం జరుగుతోంది. ఇంటింటికీ వెళ్లి ధృవీకరణద్వారా జాబితాను జల్లెడ పడుతున్నారు. ఒకటి కన్నాఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదై, వారు మరో చోట నివసిస్తుంటే వారి ఓటు హక్కు ఆ ప్రాంతానికే మార్చుకోవాలి. ఎక్కడ శాశ్వత నివాసం ఉంటుందో అక్కడే ఓటును పొందాలి. అంతేగానీ పలుచోట్ల ఓటును కలిగి ఉండడం కూడా నేరం. ఇలాంటి విషయాలను రాజకీయా పార్టీలు ప్రచారం చేయడం లేదు. రాజకీయ ఎత్తుగడ కోసం ఓట్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయి. 'సర్' పూర్తిగా చట్టబద్దమైన పారదర్శక పక్రియ అనడంలో సందేహమే లేదు. కేంద్ర ఎన్నికల సంఘం తరచు సమీక్షలు చేయడం ద్వారా ఓటర్ల గుర్తింపునకు వెసులు బాటుగా అవగాహన కల్పించడం, వారి ఓటుకు చోటు లభించేటట్లు చేయడం అత్యంతావశ్యకం. అవగాహనలోపం వల్ల అర్హులైన ఓటర్లు కూడా తమ 'ఓటుహక్కును దక్కించుకోవడం కోసం అజాగ్రత్తగా ఉండరాదు. రాజకీయ పార్టీలు గ్రామాల వారీగా జాబితాలు ముందుర వేసుకుంటే ఎవరు స్థానికులో ఎవరు కాదో తెలుస్తుంది. ఎవరు ఓటరో కాదో తెలుస్తుంది. చనిపోయిన వారు ఎవరో కూడా వారికి తెలుసు. ఇలాంటి విషయాల్లో ఆయా పార్టీలు నేరుగా ఎన్నికల సంఘానికి సహకరించి, అనర్హత కలిగిన ఓట్లను తొలగించాలి. అప్పుడే ఓటరు సమగ్ర జాబితా రూపొందగలదు.

# అయోధ్య విరాళాల చోరీతో దిద్దుబాటు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కాకుండా.. సిబ్బంది నేలపై కూర్చునే విరాళాలను లెక్కించాలని ఆదేశించింది. డ్రెస్ కోడ్‌ను తప్పని సరి చేసింది. సిబ్బంది జేబులు లేని డార్క్ బ్లూ యూనీఫామ్ మాత్రమే ధరించాలని ఆదేశించింది. విరాళాలు లెక్కించే సమయంలో సిబ్బంది మొబైల్ ఫోన్లు, కెమెరాలు ఉపయోగించడాన్ని నిషేధించింది. అదే విధంగా సదరు సిబ్బంది ఎలాంటి జేబులు లేని ప్రత్యేకమైన దుస్తులను ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇకపై, హుండీ లెక్కింపు హాలులోకి సిబ్బంది ప్రవేశించడానికి ముందు వారికి రెండంచెల భద్రతా తనిఖీలు నిర్వహించనున్నారు. విరాళాల లెక్కింపు విధానంలో కూడా సమూల మార్పులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇకనుంచి సిబ్బంది బల్లలు, కుర్చీల వద్ద కాకుండా, నేలపై కూర్చొనే విరాళాలను లెక్కిస్తారని తెలిపారు. నగదు, ఇతర విలువైన వస్తువులు దాచుకొనేందుకు అవకాశం లేకుండా ఉండేలా సిబ్బందికి జేబులు లేని ముదురు నీలం రంగు యూనిఫాం ఇవ్వనున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఖాతాలపై ఆడిట్ నిర్వహించడానికి సిట్ సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గత ఐదేళ్లలో ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులు, ఆలయానికి వచ్చిన విరాళాలు, నిధులను వారు సమీక్షించనున్నారు. దొంగలించిన నగలను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండడానికి నిందితులు వాటిని కరిగించి.. బంగారు బిస్కెట్లుగా మార్చుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. విరాళాలు లెక్కించే సిబ్బందిని కౌంటింగ్ హాలులోకి పంపడానికి ముందు రెండు సార్లు సెక్యూరిటీ స్క్రీనింగ్ చేయనున్నారు. విరాళాలు లెక్కించే హాలు 24 గంటల పాటు నిరంతరం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంటుంది. గతంలో లాగా ఫుటేజ్ డిలీట్ అవ్వకుండా ఉండేలా డేటా స్టోరేజ్ గడువును కూడా పెంచారు. కాగా, ప్రత్యేక విచారణ బృందం సూచనల మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఈ కఠినమైన నిబంధనలను అమలులోకి తెచ్చింది.



# మిడ్జిల్‌లో నాటిన మొక్క.. మహావృక్షమైంది

మొదటిపేజీ తరువాయి..

నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత,




దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు.

రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బదీ చర్యలు

- **ఆహార భద్రతను కట్టుదిట్టంగా అమలు**
- **డ్రగ్ కంట్రోలర్, ఫుడ్‌సేఫ్టీ విభాగాలు కలసిపనిచేయాలి**
- **అధికారులకు సిఎస్ సంజయ్ జాజూ ఆదేశం**
- **వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి**
- **ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను సిద్ధం చేయండి**
- **రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి**
- **కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు**

హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో సిఎం సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి సి.వి.ఆనంద్, సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, ఎన్.శ్రీధర్, జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, అడిషనల్ డిజి(ఇంటెలిజెన్స్) విజయ్ కుమార్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, వైద్యశాఖ కమిషనర్ సంగీతా, డ్రగ్ కంట్రోలర్ డిజి అవినాష్ మొహంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సిఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. వర్షభావ పరిస్థితులను అధిగమించేందుకు జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని, దీనివల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం వీడియో కాన్ఫరెన్స్



నిర్వహించారు. వ్యవసాయం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్యా శాఖల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించిన ఆయన, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా జరిగేలా గట్టి నిఘా ఉంచాలని, పంటల వైవిధ్యం పై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో కాలానుగుణ వ్యాధుల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరని సీఎస్ స్పష్టం చేశారు. పారిశుధ్యం, దోమల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతూనే, వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కొరత లేకుండా సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటశాలలకు అనువైన స్థలాలను గుర్తించి, అక్కడ మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాధాన్యతా అంశాలన్నింటినీ కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నిరంతర సమీక్షలు జరపాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

# ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటా

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణం, ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రజల గుండెల్లో 'రేవంతన్న'గా నిలిచే స్థాయికి చేరడం వెనుక ప్రజల విశ్వాసమే కారణమని సీఎం పేర్కొన్నారు. లక్షల అక్షరాలతో రాసినా... కోట్ల పదాలతో చెప్పినా... ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్న రేవంత్ రెడ్డి... ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో తనతో కలిసి నడిచిన ప్రజలు, కార్యకర్తలు, ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో శ్రామికుడిగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా...'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని భావోద్వేగంగా పేర్కొన్నారు.

# అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి



మొదటిపేజీ తరువాయి..

అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు కండరాలు పెంచే స్టెరాయిడ్స్

మొదటిపేజీ తరువాయి..

విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, ముషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.6.50 లక్షల విలువైన 770కి పైగా స్టెరాయిడ్స్ వయల్స్, యాంపూల్స్, ఇంజెక్షన్లతో పాటు మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం.. 'డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే జిమ్ ట్రైనర్లు స్టెరాయిడ్స్‌ను ఆన్‌లైన్ ద్వారా తెప్పించి యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఆన్‌లైన్ జిమ్ ట్రైనర్ బట్టే శివ, మహమ్మద్



ఫుర్ఖానుద్దీన్ ఫైసల్‌తో పాటు మరో నలుగురు సబ్-సెల్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 'మెడ్‌హౌస్ ఫార్మా', పంజాబ్‌కు చెందిన 'షిప్ రాకెట్' వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, కొరియర్ సేవల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముదిద్ చౌహాన్, పంజాబ్‌కు చెందిన రాజన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నారని' తెలిపారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే కొంతమంది యువకులు కృత్రిమ మేధస్సు (ఏఐ) సాయంతో నకిలీ వైద్యుల ప్రిస్క్రిప్షన్లు రూపొందించి మెడికల్ షాపుల నుంచి కూడా స్టెరాయిడ్స్ కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో బయటపడిందని తెలిపారు. జిమ్ యజమానులు, ట్రైనర్లు, సభ్యుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని, నగరంలోని జిమ్‌లలో ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వైభవ్ గైక్వాడ్ స్పష్టం చేశారు.

# ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

లాభం చేకూర్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తక్షణం అమల్లోకి వస్తుందంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో కేంద్రం ఉల్లి ధరను పలుమార్లు పెంచింది. ఉల్లి బఫర్ స్టాక్ సేకరణ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఉల్లి కనీస మద్దతు ధరను పలుమార్లు పెంచింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, జూన్ 1 నాటికి కేవలం 2 వేల టన్నుల ఉల్లినే ప్రభుత్వం సేకరించగలిగింది. దీంతో, పలుమార్లు ధరలను పెంచింది. ఉల్లి ధర కేజీకి రూ.12.7 నుంచి రూ.15.80కు పెంచుతూ మే 22న ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13న ధరను కేజీకి రూ.16.50కు పెంచింది. జూన్ 20న కిలో ఉల్లిపాయల ధరను రూ.18.75కు పెంచింది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, 2025-26లో ఉల్లిపాయల ఉత్పత్తి 307.33 లక్షల టన్నులకు చేరుకుంటుందది. 2024-25 మధ్య కాలంలో 307.67 లక్షల టన్నుల ఉల్లిపాయల సేకరణ జరిగింది.

# బద్రీనాథ్ ఆలయంలో ఆర్థిక అవకతవకలు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. ఈ వ్యవహారానికి సంబంధించి విధుల్లో ఉన్న ఉద్యోగుల వివరాలనూ కోరాం' అని తెలిపారు. కాగా.. బద్రీనాథ్ ఆలయంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని భైరవ సేన అనే ఓ సంస్థ ఆరోపించింది. ఆలయ కమిటీ ఛైర్మన్ వ్యక్తిగత సహాయకుడికి సంబంధమున్న నిధుల దుర్వినియోగం ఆరోపణలపై పారదర్శకంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. అయితే.. దీనిపై ప్రెసిడెంట్ ద్వివేది స్పందిస్తూ.. సోషల్ మీడియాలో తన వ్యక్తిగత కార్యదర్శిగా పేర్కొన్న వ్యక్తి బీకేటీసీలో ఓ ఉద్యోగి మాత్రమేనన్నారు. ఆయన గతంలో ముగ్గురు మాజీ ఛైర్మన్ల వద్ద పనిచేశారని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై బీకేటీసీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి సోహన్ సింగ్ రంగడ్ మాట్లాడుతూ.. 'నిధుల దుర్వినియోం ఆరోపణలు రావడంతో వెంటనే ఆలయ ప్రాంగణంలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించాం. కానీ ఆ ఫుటేజీ స్పష్టంగా లేకపోవడంతో పూర్తివివరాలు తెలియరాలేదు. అయినప్పటికీ ఈ విషయం అత్యంత సున్నితమైనదిగా భావించి, ఛైర్మన్‌కు నివేదించాం' అని చెప్పారు. ఛైర్మన్ ఆదేశాలతో సదరు ఉద్యోగుల వివరాలు సేకరించడం సహా వారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు అంతర్గత కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించామన్నారు. విచారణలో ఎవరైనా తప్పుచేసినట్లు రుజువైతే.. వారిపై బీకేటీసీ చట్టం-1939, ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ అంశం కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించినది కావడంతో నిరాధార ఆరోపణలు, తప్పుదోవ పట్టించే ప్రచారాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.



## వానకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి అవసరం : ఎంపీడీవో రామకృష్ణ



సోన్, జూలై 03 (ప్రజా జ్యోతి) : వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సోన్ మండల ఎంపీడీవో కె.రామకృష్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో ఆయన పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీలు, రహదారులు, తాగునీటి వనరులను పరిశీలించి పరిశుభ్రతకు సంబంధించిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో ఇండ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని అన్నారు. నూతనంగా భాద్యతలు చేపట్టి మొదటిసారి గ్రామానికి వచ్చిన ఎంపీడీవోను గ్రామ సర్పంచ్ గుర్రం రాము శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమయా తస్కిన్ పాల్గొన్నారు.

## శ్రీ బావి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు





మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ బావి పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో భక్తిపూర్వకంగా మొక్కులు చెల్లించిన సురేఖ ప్రేమ్ సాగర్ రావు, తల్లి ఆశీస్సులతో రైతులు, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతూ ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ప్రార్థించారు. దేవాలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.1 లక్షల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆమె చేసిన ఈ సహాయానికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ శేర్ లక్ష్మీ--పవన్, కమిటీ సభ్యులు సురేఖమ్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను రాజకీయ వేదికగా మార్చొద్దు

- కార్మికుల చెమటను రాజకీయ లాభాలకు వాడుకోవద్దు
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్
- సంస్థ ప్రతిష్టను పరిరక్షించడం, సంస్థ భవిష్యత్తును సురక్షితంగా ఉంచడమే ఏఐటీయూసీ లక్ష్యం



మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి) : సింగరేణిని రాజకీయ వేదికగా మార్చవద్దని, కార్మికుల చెమటను రాజకీయ లాభాలకు వాడుకోవద్దని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, గణాంకాల అంశంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడాలనుకుంటే దానికి సరైన వేదిక తెలంగాణ శాసనసభేనని, అక్కడ ప్రభుత్వం సమాధానం చెబుతుందని, అవసరమైతే సింగరేణి యాజమాన్యం కూడా అధికారికంగా వివరణ ఇవ్వగలదని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. గనులపైకి వచ్చి పదేపదే మీడియా సమావేశాలు నిర్వహిస్తూ సింగరేణి సంస్థను రాజకీయ వివాదాల్లోకి లాగడం వల్ల సంస్థ ప్రతిష్ట, పరపతి దెబ్బతింటుందని ఆయన శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 7.5 మిలియన్ టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి చూపించారని, అప్పట్లో ప్రస్తుతం అదే పార్టీలో ఉన్న ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ బహిరంగంగా విమర్శించిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అప్పుడు మౌనం వహించిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎవరిదైనా తప్పు జరిగితే ప్రశ్నించడం తమ బాధ్యతేనని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి గణాంకాలపై అనుమానాలు ఇవాళ కొత్తగా వచ్చినవి కాదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయని తెలిపారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ అవసరాలకు అనుగుణంగా సింగరేణిని వేదికగా ఉపయోగించుకోవడం జరుగుతోందని, అయితే ఏఐటీయూసీ మాత్రం మొదటి నుంచీ ఒకే విధానాన్ని అనుసరిస్తోందని చెప్పారు. సింగరేణి ప్రతిష్టకు భంగం కలిగించే రాజకీయాలను ఎవరు చేసినా తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. తమ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఎప్పుడూ గౌరవప్రదంగానే సంబోధించామని, కానీ ఆయన పేరును ఏకవచనంతో పదేపదే ప్రస్తావించడం హుందాతనానికి తగదని అన్నారు. రాజకీయ విభేదాలు, విమర్శలు ఉండవచ్చుని, కానీ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే భాష ప్రజాస్వామ్య సంస్కృతికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలని జరుగుతున్న నిరాహార దీక్షల సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు కూనంనేని సాంబశివరావు ఇచ్చిన సమాధానాన్ని కావాలనే వక్రీకరించడం దురుద్దేశపూరిత చర్యగా పేర్కొన్నారు. ఆయన ఎక్కడా "బొగ్గు దొంగతనం జరగలేదు" అని చెప్పలేదని, టార్గెట్ రాకపోయినా వచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించడం కూడా తప్పేనని పేర్కొన్నారని తెలిపారు. బొగ్గు దొంగతనం జరిగిందని ప్రచారం చేయడం వల్ల కష్టపడి పనిచేస్తున్న కార్మికులు అయోమయానికి గురవుతారని మాత్రమే ఆయన వ్యాఖ్యానించారని వివరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సంస్థ పేరును రాజకీయ ప్రచారానికి ఆయుధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 70 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తు, వారి కుటుంబాల జీవనోపాధి కంటే ఎన్నికలకే ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. గనులపై వందలాది మంది వెళ్లి బొగ్గు చూపెట్టాలని అధికారులపై ఒత్తిడి తీసుకురావడం వల్ల కార్మికులు అభద్రతకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణిని రాజకీయ రణరంగంగా మార్చే ప్రతి ప్రయత్నాన్ని కార్మికలోకం తిప్పికొడుతుందని హెచ్చరించారు. ఇప్పటికే సింగరేణిలో అధిక రాజకీయ జోక్యం, అవినీతి వల్ల సంస్థ తీవ్రంగా నష్టపోయిందని, భవిష్యత్తుపై ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు . కార్మికుల ఐక్యతను దెబ్బతీసే, సింగరేణి ప్రయోజనాలకు భంగం కలిగించే రాజకీయ జోక్యాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు. సింగరేణిని రాజకీయాలకు అతీతంగా ఉంచడం, కార్మికుల హక్కులను కాపాడడం, సంస్థ ప్రతిష్టను పరిరక్షించడం, సంస్థ భవిష్యత్తును సురక్షితంగా ఉంచడమే ఏఐటీయూసీ లక్ష్యమని, ఈ విషయంలో కార్మికులు ఐక్యంగా ఉండాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం!

- లారీ బ్రేకులు ఫెయిల్.. ఆటో, టిప్పర్‌లను ఢీకొట్టిన వైనం
- వెనుకే వచ్చిన ఆర్టీసీ బస్సు.. సురక్షితంగా 30 మంది ప్రయాణికులు







నేరడిగొండ, జులై 03 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి బ్రిడ్జిపై నిర్మల్ వెళ్లే మార్గంలో శుక్రవారం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఆదిలాబాద్ వైపు నుండి నిర్మల్ వైపు అతివేగంగా వెళుతున్న ఓ లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో వరుసగా వాహనాలను ఢీకొంటూ బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో తృటిలో భారీ ప్రాణ నష్టం తప్పడంతో స్థానికులు, ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

**వరుస వాహనాలపైకి దూసుకెళ్లిన లారీ :**

స్థానికుల కథనం ప్రకారం.. జాతీయ రహదారి 44పై లారీ (నంబర్: పి బి 13 బి బి 9179) అతివేగంగా వస్తుండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో నియంత్రణ కోల్పోయిన లారీ.. మొదటగా నేరడిగొండకు చెందిన కోడిగుడ్ల ఆటో (నంబర్: టీఎస్ 01 యూ 7054)ను బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ఆటో రోడ్డుపైనే పల్టీ కొట్టింది. ఆ వెంటనే సదరు లారీ కంకర లోడుతో వెళుతున్న మరో టిప్పర్‌ను ఢీకొని, బ్రిడ్జి రక్షణ గోడను గుద్దుకుని ఆగిపోయింది. అదే సమయంలో వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు కూడా స్వల్పంగా ఢీకొనడంతో బస్సులోని దాదాపు 30 మంది ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం కారణంగా హైవేపై దాదాపు 30 నిమిషాల పాటు వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న మండల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను దారి మళ్లించి క్లియర్ చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణం: ప్రజల మండిపాటు జాతీయ రహదారిపై ప్రస్తుతం జరుగుతున్న మరమ్మత్తు పనుల్లో కాంట్రాక్టర్ కనీస నియమాలు పాటించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డుపై సరైన రక్షణ చర్యలు, హెచ్చరికల బోర్డులు లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**"ఇక్కడ ప్రమాదాలు పొంచి ఉన్నాయి..** తగిన జాగ్రత్తలు తీసుకోండి" అని ఇప్పటికే పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాకే అధికారులు, కాంట్రాక్టర్ స్పందిస్తారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే హైవేపై వాహనదారుల భద్రతను గాలికొదిలేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తాళ్లపేట్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

మాతా-శిశు సంరక్షణ, వ్యాక్సినేషన్, వర్షాకాల వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి





మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శుక్రవారం తాళ్లపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్యులు, వైద్య సిబ్బందికి పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్నేహితతో పాటు వైద్య సిబ్బందితో సమావేశమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలపై సమీక్షను నిర్వహించారు. ముఖ్యంగా మాతా-శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణులను వందశాతం నమోదు చేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆశా ఆరోగ్య కార్యకర్తలు ప్రసవాల కోసం గర్భిణులను మంచిర్యాల లేదా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు మళ్లించినట్లు గుర్తిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే జాతీయ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పిల్లల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, అన్ని రకాల వ్యాక్సిన్లను సరైన సమయంలో సరైన మోతాదులో పిల్లలకు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మండల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల స్థాయి బృందాల ద్వారా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని ఉపకేంద్రాల పరిధిలో ఆశా ఆరోగ్య కార్యకర్తల వద్ద డెంగ్యూ, మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి ద్వారా వ్యాపించే టైఫాయిడ్, జాండీస్, విషజ్వరాలు, డయేరియా వంటి వ్యాధులతో పాటు దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు స్పందించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో అసంక్రమణ వ్యాధులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, 30 సంవత్సరాల పైబడిన వారికి వందశాతం ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని సూచించారు. డయాబెటిస్, బీపీ రోగులకు సరైన సమయంలో మందులు అందించాలని, ప్రతి రోగి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను ఈ-ఔషధి పోర్టల్‌లో నమోదు చేయాలని, మందులను రోగులకు పంపిణీ చేసిన తర్వాత వాటి వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. ఎక్స్‌పైరీ మందులపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ప్రతిరోజూ నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పర్యవేక్షిస్తూ ఫలితాలను సకాలంలో రోగులకు అందించాలని సూచించారు. అలాగే వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్నేహిత, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, జూనియర్ అసిస్టెంట్ వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి





- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు
- 2026 ఆగస్టు 2న ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలు
- సీపీఐ కార్యాలయంలో పోస్టర్ విడుదల

మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. మంచిర్యాలలోని సీపీఐ కార్యాలయంలో 2026 ఆగస్టు 2న జరగనున్న ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభల పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 ఆగస్టు 2న మంచిర్యాల సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో పాత కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు నష్టం జరిగినప్పుడు కార్మిక శాఖ అధికారులు యాజమాన్యాలతో చర్చించి బాధిత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉండేవారని తెలిపారు. అయితే కొత్త లేబర్ కోడ్‌ల వల్ల ఆ అధికారాలు తొలగిపోయి, కార్మిక శాఖ అధికారులు కేవలం యాజమాన్యాలు, కార్మికుల మధ్య అనుసంధానకర్తలుగా మాత్రమే మిగిలిపోయారని అన్నారు. కొత్త కార్మిక చట్టాల ప్రభావం ఇప్పటికే కనిపిస్తోందని, ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా యాజమాన్యాలకు అనుకూలంగా పది నుంచి పన్నెండు గంటల పని విధానం అమలులోకి వస్తోందని అన్నారు. ఇది కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, కార్మికుడికి ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటల నిద్ర అవసరమనే సూత్రాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండి అక్బర్ అలీ, కలిందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, దాగం మల్లేష్, లింగం రవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మధు, హమాలీ యూనియన్ అధ్యక్షుడు పానుగంటి సత్యనారాయణ, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



జన్నారం, జూలై 3 (ప్రజాజ్యోతి) : పూర్ణచంద్రరావు(పీ.సీ.ఆర్) ఫౌండే షన్ ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని పొనకల్ గ్రామ పరిధిలో ఉన్న చెరుకు గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,అంగన్వాడీ విద్యార్తులకు శుక్రవారం రోజున ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు పీ.సీ.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ చేశామని,ముమ్ముందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రాజ్ కుమార్,ఫౌండేషన్ సభ్యులు చింతల సతీష్,ఉపాధ్యాయులు రాజశేఖర్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో విత్తనాల పంపిణీ! హాజరైన ఎమ్మెల్యే





నేరడిగొండ జూలై 03(ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు 192 పత్తి విత్తనాల బ్యాగులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని, ఆధునిక పద్ధతుల్లో సాగు చేయాలన్నారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి (ఏఓ), ఏఈఓలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్, సాబ్లే సంతోష్, సుజీల్, శ్రీకాంత్ రెడ్డి, రాథోడ్ సురేందర్, ప్రతాప్ మరియు స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు 'ఎల్ఎస్‌డీ' వ్యాక్సినేషన్



నేరడిగొండ, జులై 03 (ప్రజా జ్యోతి): మండలంలో ముద్ద చర్మవ్యాధి (ఎల్ ఎస్ డి) నివారణ టీకాల పంపిణీ ముమ్మరంగా కొనసాగుతోంది.

ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పశువైద్యులు డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో పశువులకు ఎల్ఎస్‌డీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టీకాల పంపిణీని గ్రామ సర్పంచ్ రూపవాత్ వెంకట్రామ్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు. డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ.. వ్యాధి సోకిన పశువులను వెంటనే మంద నుండి వేరు చేసి ప్రత్యేకంగా ఉంచాలి. బాధింత పశువులకు యాంటీబయోటిక్స్, పారాసెటమాల్ మరియు గాయాలకు యాంటీ సెప్టిక్ క్రీములను వాడాలి. పశువులకు వ్యాధి పూర్తిగా నయమైన తర్వాతే తిరిగి మందలోకి పంపించాలి. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకన్న, కూన సురేష్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు



సోనాల, జులై 03 (ప్రజాజ్యోతి) : సోనాల మండల కేంద్రంలోని 224 బూత్‌లో గల ఓటర్ల ఇంటికి వెళ్లి, వారితో మమేకమై ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత ఎంత ముఖ్యమో చెప్తూ ఓటు కోల్పోతే సంక్షేమానికి పేదవాడు దూరమయ్యే ప్రమాదం ఉందని తెలియచేసారు.ఎన్యుమరేషన్ ఫార్మ్ ఎలా నింపాలో వివరిస్తూ వారందరి ఫారాలను నింపి వారందరినీ చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి హరిసింగ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్, బోథ్ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు జంగళబోజన్న, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎలు బాశెట్టి సుదర్శన్, మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంక్షేమ పథకాలు రైతులు సద్వినియోగ పరచుకోవాలి

సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి



సోనాల, జులై 03 (ప్రజాజ్యోతి) : సోనాల మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో కపాస్ క్రాంతి పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా రైతులకు 100% సబ్సిడీతో ఉచిత పత్తి గింజలతో పాటు, (హెచ్, డి, పీ, ఎస్) మరియు క్లోజర్ స్పేసింగ్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేయాలని వివరించారు. ఈ కంపెనీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవ మాట్లాడుతూ... రైతులు ఉచిత పత్తి గింజలు తీసుకెళ్లాలని, వ్యవసాయ శాఖ ద్వారా వచ్చినటువంటి సౌకర్యాలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, ఘన్పూర్ సర్పంచ్ మడవి రమాదేవి భీం రావు,ఏఈఓ ఉమ, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కోట ( కె) ఉప సర్పంచ్ మాధవ్, ప్రకాష్, గజ్జు,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

- దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్ల పంపిణీ చేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూలై 4 (ప్రజాజ్యోతి): దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో



కలిసి కలెక్టర్ అర్హులైన దివ్యాంగులకు 8 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు, 3 బ్యాటరీ ఆపరేటెడ్ వీల్‌చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం, స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకే అవసరమైన సహాయక పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు వారి దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మరింత స్వావలంబన సాధించాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సీపీవో హరికృష్ణ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నూతన కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- బండమీదిపల్లిలో నిర్మాణాలను పరిశీలించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎన్.వి. శ్రవణ్ కుమార్

మహబూబ్‌నగర్, జులై 4 (ప్రజాజ్యోతి బ్యూరో): బండమీదిపల్లిలో నిర్మాణంలో ఉన్న నూతన జిల్లా కోర్టు భవన సముదాయం పనులను వేగవంతం చేసి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు పరిపాలన అధికారి ఎన్.వి. శ్రవణ్ కుమార్ ఆర్అండ్‌బి అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కోర్టు సందర్శనలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత, అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్



జడ్జిలతో కలిసి బండమీదిపల్లిలో జరుగుతున్న కోర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి, కోర్టు భవనాలు, పార్కింగ్ స్థలం, న్యాయమూర్తుల నివాస గృహాలు, కోర్టు ప్రాంగణం చుట్టూ నిర్మించే ప్రహరీ గోడ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించిన న్యాయమూర్తి, స్లాబ్ పనులు పూర్తైన అనంతరం మరోసారి నిర్మాణాలను పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు వి. శారదా దేవి, పి. ఆంజనేయులు, మహమ్మద్ అఫ్రోజ్ అక్తర్, తమ్మన్ రాజా రాజేశ్వరి, సీనియర్ సివిల్ జడ్జిలు వడ్డేమాన్ ఈశ్వరయ్య, గుడ్ల రాధిక, కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం

నాగర్ కర్నూల్ జులై 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఊరుకొండ కేంద్రంలోని అంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి మేళ తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు గావించారు. ఊరుకొండ ఆలయ అభివృద్ధి కొరకు జిల్లా ఉన్నత అధికారులతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు పర్యటనలో భాగంగా



ఉరుకొండ ఆలయం వద్ద చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ మల్లురవి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల తో పాటు కలెక్టర్లు ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు తండోపాతండాలుగా తరలివచ్చి తిలకించారు. సీఎం పర్యటనలో భాగంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీస్ బలగాలు మోహరించాయి.

## బస్వాయిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

అడ్డాకుల, జులై 4 (ప్రజాజ్యోతి): అడ్డాకుల మండల పరిధిలోని బస్వాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సహకారంతో హనుమాన్ ఆలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపాలి:సీ ఎస్ సంజయ్ జాజు

గద్వాల జూలై 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రతి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలిపేలా అధికారులు లక్ష్యబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.హైదరాబాద్ నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వ్యవసాయం,తాగునీటి సరఫరా,సాగునీటి నిర్వహణ,వైద్య ఆరోగ్య సేవలు,విద్యా రంగం,ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ,రానున్న ఆరు నెలల్లో ప్రతి జిల్లాలో అభివృద్ధిలో గణనీయమైన మార్పు కనిపించేలా అధికారులు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వేగంగా పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ప్రజల సంక్షేమం,సమగ్ర అభివృద్ధికి దోహదపడే వినూత్న ఆలోచనలు,ఆవిష్కరణాత్మక కార్యక్రమాలతో అధికారులు ముందుకు రావాలని కోరారు.త్వరలో జిల్లాలను సందర్శించి ప్రభుత్వ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు.వర్షాకాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని,రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాభావం లేదా అధిక వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కాంటింజెన్సీ క్రాప్ ప్లాన్



సిద్ధంగా ఉంచాలని,రైతులను పంటల వైవిధ్యీకరణ వైపు ప్రోత్సహించాలని సూచించారు.నానో యూరియా వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు.రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా,వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది,చికిత్సా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం,మధ్యాహ్న భోజన పథకాన్ని




సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల పురోగతిపై జిల్లాల వారీగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు.గద్వాల ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్,సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.రైతులకు అవసరమైన సేవలు,తాగునీటి సరఫరా,సీజనల్ వ్యాధుల నివారణ,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మఖ్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్

-పార్టీని బలోపేతం చేసేందుకు ఆహోర్నిశలు కృషి చేస్తాం: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 04 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం లోని మఖ్తల్, మాగనూర్, ఊట్కూర్, కృష్ణ,






నర్వ, ఆత్మకూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతోపాటు మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియామిస్తూ కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు కె.ప్రశాంత్ రెడ్డి నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం లోని మఖ్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గుడిగండ్ల ఈడ్గి శ్రీనివాస్ గౌడ్,మాగనూర్ మండల అధ్యక్షులుగా పారేవుల శివరాం రెడ్డి,ఊట్కూర్ మండల అధ్యక్షులుగా సూర్య ప్రకాష్ రెడ్డి,కృష్ణ మండల అధ్యక్షులుగా విజయ్ గౌడ్, నర్వ మండల అధ్యక్షులుగా బేసం చెన్నయ్య సాగర్ అధ్యక్షులతోపాటు మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అల్కూరి రవికుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో మంత్రి వాకిటి శ్రీహరి సలహాలు సూచనలతో ప్రతి కార్యకర్తతో కలిసి కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా మాపై నమ్మకం ఉంచి మండల టౌన్ అధ్యక్షులుగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్-2026 పనులను పరిశీలించిన డిప్యూటీ సీఈఓ చెన్నయ్య

ఎన్యూమరేషన్ ఫారాలు,డిజిటైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

గద్వాల జూలై 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీతో పాటు డిజిటైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ చెన్నయ్య అధికారులను ఆదేశించారు.శనివారం గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని జెమ్మిచేడు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్– 2026 పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి జాబితాలో నమోదు చేయడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీతో పాటు డిజిటైజేషన్ ప్రక్రియను కూడా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.డేటా నమోదు సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి,ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ఇంటింటి సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించి,ఏఎస్‌డీ (ఆబ్సెంట్,షిఫ్టెడ్,డెడ్) జాబితాను క్షేత్రస్థాయి ధృవీకరణ ఆధారంగా సిద్ధం చేయాలని చెప్పారు.గైర్హాజరైన వారు,శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన



వారు,మరణించిన వారి వివరాలను పూర్తిస్థాయి నిర్ధారణ అనంతరమే నమోదు చేయాలని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న డిజిటైజేషన్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు,డేటా ఎంట్రీలో డూప్లికేట్ నమోదులు,అసంపూర్ణ వివరాలు లేదా ఇతర లోపాలకు తావులేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీనివాసరావు,గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు,జిల్లా ఐటీ సపోర్ట్ బృందం, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: టీపీయూఎస్

- పీఆర్సీ అమలు చేసి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి
- 6 డీఏలు, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

చిన్నంబావి, జూలై 4 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్–తపస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం చిన్నంబావి మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.చిన్నంబావి మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ, పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి 51 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ–కుబేర్‌లో నిలిచిపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.అలాగే పెన్షనర్లకు రావాల్సిన ప్రయోజనాలు ఆలస్యం కాకుండా చూడాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించి ఎంటీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ స్కూళ్ల సమస్యలు, జీవో–190 అమలు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు, సీపీఎస్ రద్దు, గురుకుల, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కోసం



నిధులు విడుదల చేయడంతో పాటు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల వార్షిక క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులకు పలుమార్లు వినతులు సమర్పించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ల ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్. భరత్ కుమార్, ఆర్. శివుడు, పి. మణ్యెంకొండ, వి. శ్రీలక్ష్మి, పి. పవన్ కుమార్, ఎ. శివరాముడు, కె. చంద్రశేఖర్, ఓ. కరుణాకర్, కె. నరేందర్, వి. అనిత, బి.వి. సాయి జ్యోత్స్న, ఆర్. సంజీవ్, ఆర్. శ్యామలీల దేవి, రాఘవేంద్ర, జి. మధు, స్వామి లోకనాథ్, వెంకటస్వామి, సి. అనూష, పి. షబానా బేగం, ఎస్. పుష్పవతమ్మ, బి. కవిత, రత్నయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలపై విద్య అధికారుల పర్యవేక్షణ కరువు

అచ్చంపేట జూలై 4 (ప్రజా జ్యోతి ) అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో




ఎంఈఓ శ్రీనివాస్ మూర్తి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ చరణ్ మాట్లాడుతూ.. అచ్చంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాన్ని ఎక్కడ నిబంధనలు అమలు చేయడం లేదని వారు అన్నారు విద్యాహక్కు చట్టం ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు నోట్ బుక్ టైబెల్టు డ్రెస్సులు షూ అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ఏక ప్రైవేటు పాఠశాలలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేటు పాఠశాలలో కనీస అవసరాలు అయినా టాయిలెట్స్ బాత్రూమ్స్ ఫైర్ స్టేఫ్టీ గ్రౌండ్ త్రాగునీరు ఎక్కడ లేవని వారు గుర్తు చేశారు పాఠశాలల ముందే సెటర్లు ఓపెన్ చేసుకొని అధిక ధరలకు అమ్ముతూ పేరెంట్స్ జేబులు కాళీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అడ్మిషన్ పేర్లతో విద్యార్థుల దగ్గర్నుంచి అధిక మొత్తం లో వసూలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు గత విద్యా సంవత్సరం నర్సరీ విద్యార్థులకి 12 వేల రూపాయలు తీసుకుంటే ఈ విద్యా సంవత్సరం 18 వేల రూపాయలుతీసుకుంటున్నారని వారు ఆరోపించారు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు సైదులు చరణ్ రమేష్ గోపాల్ రవి రాములు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు తపస్ వినతి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 04 (ప్రజా జ్యోతి): పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మఖ్తల్ మండల అధ్యక్షులు నరసింహ,మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ – కుబేర్ లో పేరుకుపోయిన బిల్లుల కు సత్వరం నిధులు మంజూరు చేయడం,



పెన్షనర్లకు అన్ని రకాల పెండింగ్ బిల్లుల కు నిధుల మంజూరు, సిపిఎస్ రద్దు, కేజీబీవీ,మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం తోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు సత్వరమే గ్రాంట్ల మంజూరు వంటి సమస్యల పరిష్కారం కోరుతూ తపస్ మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి పత్రం అందజేయమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి అపర్ణ, జిల్లా కార్యదర్శి వెంకట్ రాములు,మండలం కోశాధికారి అనిల్ రెడ్డి,మండల బాధ్యులు రాజగోపాల్, ఆంజనేయులు,రాముగౌడ్, రవీందర్ రెడ్డి,జగదీశ్, ప్రవర్ధన్, రాజంజనేయులు,శ్రీకాంత్,సురేష్ రాము,లక్ష్మణ్,అశోక్ గౌడ్, వెంకటేష్,కుబేర నరసింహ, నర్సిములు, మహేష్, రవికుమార్,వెంకటేష్,వీణ, కృష్ణవేణి, విజయశ్రీ, రేణుక, సుభాషిణి, వరలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం:అదనపు కలెక్టర్ మధుమోహన్

గద్వాల జూలై 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్ అన్నారు.శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి నిర్మూలన కోసం దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దొడ్డి కొమురయ్య సేవలను గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు.బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అక్బర్ పాషా,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామికి రూ.1.70 లక్షల విలువైన వెండి పాదాల విరాళం

మల్దకల్ జూలై 04(ప్రజా జ్యోతి): ఆదిశిలా క్షేత్రం మల్దకల్‌లోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రాయచూరుకు చెందిన గదర్ బెట్టప్ప–పద్మావతమ్మ దంపతులు 524 గ్రాముల వెండి పాదాలను విరాళంగా



అందజేశారు.వీటి విలువ సుమారు రూ.1.70 లక్షలు ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద్‌రావు,ఈవో సత్యచంద్రారెడ్డి సూచన మేరకు వెండి పాదాలను ఆలయ అర్చకులకు అందజేశారు.అనంతరం వాటిని శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దాత దంపతులకు స్వామివారి శేషవస్త్రం,చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేసి ఆలయ అధికారులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు,ఆలయ అర్చకులు రవి, చంద్రశేఖర్‌రావు,వాల్మీకి పూజారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవానికి పెద్దపీట.. గరిడేపల్లి ఎంఈఓ కీలక నిర్ణయం

ఉపాధ్యాయుడి వ్యక్తిత్వమే విద్యార్థికి తొలి పాఠం

మండల విద్యాధికారి ఛత్రు నాయక్

గరిడేపల్లి,జూలై 04 (ప్రజా జ్యోతి): ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో గరిడేపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ) ఛత్రు నాయక్ కీలక నిర్ణయం తీసుకున్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ



పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఫార్మల్ డ్రస్ కోడ్‌ను తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఉపాధ్యాయులు టీ–షర్టులు, జీన్స్,టోపీలు వంటి సాధారణ దుస్తులు ధరించి విధులకు హాజరు కాకూడదని స్పష్టం చేశారు.మహిళా ఉపాధ్యాయురా ల్లు సంప్రదాయ చీరలోనే విధులు నిర్వహించాలని సూచించారు."ఉపాధ్యాయుడి వ్యక్తిత్వమే విద్యార్థికి తొలి పాఠం"అనే భావనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఉపాధ్యాయుల హుందాతనం, క్రమశిక్షణ విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపుతుందని,పాఠ శాల ల్లో విద్యా వాతావరణాన్ని మరింత మెరుగుపరచడమే ఈ నిర్ణయం ఉద్దేశమన్నారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ,భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయ వృత్తి ప్రతిష్ఠను మరింత ఉన్నతంగా నిలబెట్టే దిశగా గరిడేపల్లి ఎంఈఓ తీసుకున్న ఈ నిర్ణయం విద్యావర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

## పట్టు జారిందా.... ప్రాణం గోవిందా..

గత నెలల నుండి పత్రికలలో ప్రచురించబడిన పట్టించుకోని అధికారులు

- ప్రాణం పోయినా తరువాత.. తెలుస్తుందా మీకు...



నార్కట్ పల్లి, జూలై 4 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం నుండి మునుగోడు రోడ్డు రాశి ఫ్యాక్టరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఒక ఎండిపోయిన చెట్టు దర్శనమిస్తుంది. అయినా అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వర్షాకాలం ప్రభావం వల్ల ఈదురుగాలతో చెట్టు పడిపోవడం వలన ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఎండిపోయిన చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## నార్కట్ పల్లి రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

నార్కట్ పల్లి, జూలై 4 ( ప్రజా జ్యోతి): పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా వున్న రోడ్డు పనులపై భవిష్యత్ కార్యాచరణ కరపత్రం విడుదల చేస్తూ రేపు జరగబోయే నిరసన కార్యక్రమం నిరహార దీక్ష పట్టణ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని అదేవిదంగా ప్రముఖ వ్యాపారవేత్తలు, యువకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరూ సహకరించాలి




తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి యాదయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు కొప్పు శ్రావణ్, టిడిపి నాయకులు లింగాల యాదయ్య, జనసేన పార్ట్ మండల అధ్యక్షుడు మారీదు శివ కృష్ణ, బీఎస్పీ మేడి వాసు దేవ్, ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ రావణ్ మహారాజ్, మాజీ ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.వాజిద్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, వార్డు సభ్యులు నడింపల్లి నరేశ్, అమానగంటి ఐలయ్య, మంద ఉమా గిరి, మెడబొయిన రాంబాబు, వడ్డగొని రామలింగం, మరియు జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నాయకులు చింత సైదులు, నోముల రాజు, పాలకూరి రమేశ్, కమ్మంపాటి రాములు, బొబ్బిలి మల్లేష్, ఎస్.కె జానీ,మెడబోయిన అశోక్, గోసుల హరీశ్,గంధమల్ల స్వామి, నరేశ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

కోదాడ టౌన్, జూలై 04 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అగ్గడి హరిబాబు, మాధవిల కుమార్తె అలేఖ్య వివాహం పొనుగోడు గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ తో శుక్రవారం



ఘనంగా జరిగింది. కాగా శనివారం హరిబాబు నివాసంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యనారాయణ స్వామి కరుణా కటాక్షం తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను హరిబాబు మాధవి దంపతులు ఘనంగా సన్మానించారు.

## ఎస్టిమేషన్‌కే పరిమితమైన కట్టు కాలువ మరమ్మత్తులు

హామీలు గాలిలో కలిసినట్లే... పనులు మాత్రం ముందుకు కదలడం లేదు

మునగాల జులై 4 ప్రజా జ్యోతి మునగాల మండల కేంద్రంలోని లెఫ్ట్ కెనాల్ నుండి చెరువు వరకు ఉన్న కట్టు కాలువ విస్తరణ, మరమ్మత్తుల పనుల కోసం అధికారులు ఎస్టిమేషన్ రూపొందించి నెలలు గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభించకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. కాగితాలకే పరిమితమైన అభివృద్ధి పనులతో ప్రజలను మభ్యపెడుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలువ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాలువ పూడికతో నిండి, కట్టలు బలహీనంగా మారినప్ప టికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.



గ్రామసభల వేదికగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై అనేక హామీలు ఇచ్చినా వాటి అమలులో మాత్రం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోం దని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు కేవలం ఓట్ల కోసమేనా అని ప్రశ్నిస్తున్నారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపు పనులు చేపట్టక పోతే నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి చెరువుకు నీటి చేరిక దెబ్బతినడంతో పాటు సమీప ప్రాంతాలు ముంపు సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఎస్టిమేషన్‌లకే పరిమిత మైన పనులను వెంటనే ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మునగాల, జూలై 04 (ప్రజా జ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి చందా సైదాబాబు అన్నారు. శనివారం గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వామి కావాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య యాదవ్, కొక్కిరేణి పీఏసీఎస్ చైర్మన్ చందా చంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం జాతీయ



ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, వార్డు సభ్యుడు, బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రణబోతు శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, వెంకట్ రెడ్డి, కె.వి. సార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రామన్నపేట జులై 4 ప్రజా జ్యోతి రామన్నపేట/ యాదాద్రి భువనగిరి : యాదాద్రి భూనీలా సమేత చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి.



భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారంనాడు వేద పండితులతో విశ్వకసేన పూజ, పుణ్యవచనం, పంచసూక్త హోమ ములు, చండీ యాగం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేదపండితుడు కారంపూడి గీత నర్సింహాచార్యులు, ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి ప్రారంభించారు. రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఆలయ గౌరవాధ్యక్షురాలు గరిక సత్యనారాయణ రాధిక, ఉప సర్పంచ్ మోటే రమేష్, న్యాయవాది అశోక్ కుమార్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, గోదాసు అంజయ్య, కె.విజయ నందం, శీలా నాగభూషణం, చిందం లింగయ్య, గూడ లతా వరదాచార్యులు చిన్నపూడి శ్రీదేవి, కారంపూడి శ్రీదేవి కృష్ణమాచార్యులు, గోపాల చారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

రామన్నపేట జూలై 4( ప్రజా జ్యోతి) రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భూ లీల సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవం వేడుకల్లో జిల్లా రజనీ వెంకటేశు దంపతులు మూలమూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించినారు హోమం కార్యక్రమంలో పాల్గొన్నవారు రాధిక సత్యనారాయణ (సర్పంచ్) ఉప సర్పంచ్ మొటి రమేష్, ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి, కొంపల్లి ల్లి సుమలత సురేష్ , సిద్ధం లక్ష్మీబాయి లింగయ్య, రాహుల్ రాజశేఖర్, మిరియాల కవిత వెంకటయ్య, మిర్యాల జయమ్మ రమేష్, చంద్రగిరి పుష్ప నరసింహ, బొడ్డు శంకరయ్య, జింకల నరసింహ, దొంత యాదగిరి, అలిసేరు వంశీ, జ్యోతి, ఇంద్రమ్మ, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.




## రైతులను బెంబేలెత్తిస్తున్న మోటార్ దొంగలు..!

గరిడేపల్లి,జూలై 04 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మోటార్ దొంగల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. పంటలకు ప్రాణాధారమైన బోరు మోటార్లనే లక్ష్యంగా చేసుకున్న చోర ముఠాలు అర్ధరాత్రి వేళ పొలాల్లోకి చొరబడి,క్షణాల్లోనే మోటార్లను విప్పుకుని ఉడాయిస్తున్నాయి.వరుస చోరీలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు పంట సాగు చేయడానికి ఖర్చులు, మరోవైపు విద్యుత్ సమస్యలతో సతమతమవు తున్న రైతులకు ఇప్పుడు మోటార్ దొంగలు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నారు.వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన మోటార్లు ఒక్క రాత్రిలోనే మాయమవుతుం డటంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు నారు పోశారు.నారు మళ్ళకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడు తుందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా గరిడేపల్లి మండల పరిధిలోని గంగానగర్ లో గత రెండు రోజుల క్రితం బాలెం సైదులు,నట్టే జ్యోతి,బాలెం



చెన్నయ్య,మైలారి సోమిరెడ్డి,సైదాబీ,కంభం అంజిరెడ్డి నరసయ్య,వంగాల సైదిరెడ్డి,కంభం రామకృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి,తిప్పన సైదమ్మ,సైదిరెడ్డి లకు సంబంధించి న 15 మోటార్స్ కేబుల్ వైర్స్ పోవటం జరిగింది.గంగానగర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో రాత్రి గస్తీని పెంచాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మోటార్ దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు పోలీసులను కోరుతున్నారు.

## ఆలయ అభివృద్ధికి సేవాభావం ఉన్న వారికే కమిటీలో అవకాశం

కొండమల్లేపల్లి, జూలై 4(ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి పట్టణంలోని కీర్తిశేషులు స్వర్గీయ కుంభం పుల్లారెడ్డి–సుజాతమ్మ దంపతులు నిర్మించిన ప్రముఖ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం (అర్ధగిరి క్షేత్రం – మల్లెల గట్టు) మరింత అభివృద్ధి చెందాలంటే ట్రస్టు ఏర్పాటు అవసరమని ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి అన్నారు.శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు 111 మంది సభ్యులతో ట్రస్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రస్టులో సభ్యత్వం పొందాలనుకునే వారు రూ.33,111 చెల్లించి సభ్యత్వం పొందవచ్చని చెప్పారు. ఈ నెల జూలై 15లోపు సభ్యత్వ రుసుము చెల్లించిన వారికి మాత్రమే తొలి కమిటీలో అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.జూలై 18వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ట్రస్టును అధికారికంగా ఏర్పాటు చేయడంతో పాటు, సభ్యుల సమక్షంలో కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సమయం కేటాయించి సేవాభావంతో పనిచేసే వారికే కమిటీలో స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు.భవిష్యత్తులో మరింత మంది దాతలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేసి, దేవాలయాన్ని ఆధ్యాత్మికంగా, అభివృద్ధి పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సభ్యుల నుంచి పలు సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించి తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి, సునీత, స్థానిక సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి, ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి, బండారు రాము (సుధాకర్), చిత్తరంజన్ రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాంపాటి శ్రీధర్, సముద్రాల వెంకన్న, చెట్లపల్లి శ్రీనివాస్, కాసర్ల వెంకటేశ్వర్లు, రవీందర్, దాచేపల్లి నరేందర్,



ఏరుకొండ రాము, తడకమల్ల శ్రీనివాస్, యాదా ధనుంజయ, దొడ్డి సుధాకర్, కట్ట వెంకటరెడ్డి, అంకిశెట్టి శేఖర్, కాంసెట్టి నరేందర్, లోకేష్, ఇస్లావత్ సురేష్, సదానంద, శివకుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే ధ్యేయం.. ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు

మునగాల జులై 04 (ప్రజా జ్యోతి):– మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియామక మైన కాసర్ల కోటేశ్వరరావు శనివారం మండల పరిధిలోని బరాకతి గూడెం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఆలయ



కమిటీ అధ్యక్షులు,ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్(బోస్ )జానకి రెడ్డి, బరకతి గూడెం గ్రామ అధ్యక్షులు సామెల్,దేవినేని రవి, మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, యువ నాయకుడు రాజేష్, తదితరులు హాజరై కోటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## నాటుసారా స్థావరంపై పోలీసుల దాడి

10 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.. 2 లీటర్ల నాటుసారా స్వాధీనం

చింతలపాలెం, జూలై 4 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండలంలోని తమ్మారం గ్రామ పరిధిలో నాటుసారా తయారీ స్థావరంపై పోలీసులు శనివారం ఉదయం దాడి చేశారు. ఈ సందర్భంగా 10 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడంతో పాటు 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. చింతలపాలెం ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం తమ్మారం గ్రామానికి చెందిన శేషం రామకృష్ణ కృష్ణా నది ఒడ్డున



ఉన్న బీడు భూమిలో నాటుసారా తయారీ కోసం సారా బట్టీ ఏర్పాటు చేసినట్లు ముందస్తు సమాచారం అందడంతో స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి చింతలపాలెం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 10 లీటర్ల బెల్లం పానకం, 2 లీటర్ల తయారైన నాటుసారా గుర్తించారు. అనంతరం బెల్లం పానకాన్ని అక్కడికక్కడే పారబోసి, సారా తయారీ సామగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారు. స్వాధీనం చేసుకున్న నాటుసారాను సీజ్ చేసి, నిందితుడిపై చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రామన్నపేటలో చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రామన్నపేట జులై 4 ప్రజా జ్యోతి రామన్నపేట/ యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ భూనీలా సమేత చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారంనాడు వేద పండితులతో విశ్వకసేన



పూజ, పుణ్యవచనం, పంచసూక్త హోమ ములు, చండీ యాగం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేదపండితుడు కారంపూడి గీత నర్సింహాచార్యులు, ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి ప్రారంభించారు. రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఆలయ గౌరవాధ్యక్షురాలు గరిక సత్యనారాయణ రాధిక, ఉప సర్పంచ్ మోటే రమేష్, న్యాయవాది అశోక్ కుమార్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, గోదాసు అంజయ్య, కె.విజయ నందం, శీలా నాగభూషణం, చిందం లింగయ్య, గూడ లతా వరదాచార్యులు చిన్నపూడి శ్రీదేవి, కారంపూడి శ్రీదేవి కృష్ణమాచార్యులు, గోపాల చారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

రామన్నపేట జూలై 4( ప్రజా జ్యోతి) రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భూ లీల సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవం వేడుకల్లో జిల్లా రజనీ వెంకటేశు దంపతులు మూలమూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించినారు



హోమం కార్యక్రమంలో పాల్గొన్నవారు రాధిక సత్యనారాయణ (సర్పంచ్) ఉప సర్పంచ్ మొటి రమేష్, ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి, కొంపల్లి ల్లి సుమలత సురేష్ , సిద్ధం లక్ష్మీబాయి లింగయ్య, రాహుల్ రాజశేఖర్, మిరియాల కవిత వెంకటయ్య, మిర్యాల జయమ్మ రమేష్, చంద్రగిరి పుష్ప నరసింహ, బొడ్డు శంకరయ్య, జింకల నరసింహ, దొంత యాదగిరి, అలిసేరు వంశీ, జ్యోతి, ఇంద్రమ్మ, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మహిళా కాంగ్రెస్

## బలోపేతానికి కృషి చేస్తా: మర్రి అరుణ కుమారి

•మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అధ్యక్షురాలు



**అందోల్, (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవల నియమితులైన మర్రి అరుణ కుమారి శనివారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని మర్రి అరుణ కుమారి తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, మహిళా కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళల సమస్యల పరిష్కారం, సంక్షేమం, సాధికారత కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు. అలాగే ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ తన వంతు సేవలందిస్తానని పేర్కొన్నారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై మహిళల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని, మహిళా కాంగ్రెస్ సంస్థాగత బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహిళా నాయకుల పాత్ర కీలకమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### మీసేవలో పదో తరగతి

## మార్కుల మెమో ఈ-పత్రం సేవ ప్రారంభం

• ఈడీఎం ఉదయ్ కుమార్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 4: పదో తరగతి (ఎస్ఎస్‌సీ)** మార్కుల మెమో డూప్లికేట్ ఈ-పత్రాన్ని పొందేందుకు మీసేవ పోర్టల్‌లో "ఎస్ఎస్‌సీ మార్కుల మెమో ఈ-పత్రం" అనే కొత్త సేవను ప్రారంభించినట్లు ఈడీఎం ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..మీసేవ పోర్టల్‌లోని అన్ని సేవలు విభాగంలో ఎస్ఎస్‌సీ మార్కుల మెమో ఈ-పత్రం సేవను ఎంపిక చేసుకుని, అవసరమైన వివరాలను నమోదు చేసి తమ పదో తరగతి మార్కుల మెమో ఈ-పత్రం పొందవచ్చని తెలిపారు. అనంతరం ఆ ఈ-పత్రం మీసేవ భద్రతా ధ్రువపత్రంపై ముద్రించుకోవచ్చని వివరించారు. ఈ సేవకు ఒక్కో దరఖాస్తుకు రూ.62 సేవా రుసుము నిర్ణయించినట్లు తెలిపారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఈ కొత్త సేవను ప్రజలకు సత్వరంగా, సమర్థవంతంగా అందించాలని, అలాగే అర్హులైన విద్యార్థులు, దరఖాస్తుదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

## బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారమ్‌ల పంపిణీ



**రాయికోడ్ జూలై 4 (ప్రజా జ్యోతి):** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓ) ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారమ్‌ల పంపిణీ చేపట్టారు.అర్హులైన ఓటర్లకు ఫారమ్‌లను అందజేస్తూ,వాటిని సక్రమంగా పూరించి అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత గడువులోగా సమర్పించాలని అవగాహన కల్పించారు.ఓటరు జాబితాలో కొత్త పేర్ల నమోదు,వివరాల సవరణ, చిరునామా మార్పు,పేర్ల తొలగింపు వంటి అంశాలకు సంబంధించిన ఫారమ్‌లను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటరు వివరాలను సరిచేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు. ప్రజలు బీఎల్‌వోలతో సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

### మోహరం, పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్న

## ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం



**జహీరాబాద్, జూలై 04( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజక వర్గంలో శుక్రవారం ఝురాసంఘం మండలం బోపన్ పల్లి గ్రామంలో జరిగిన (బాద్ మోహరం)లాల్ సాహెబ్, మై బాషా, పీర్ల ఉత్సవాల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికి, గ్రామం నుండి పీర్లను బాజా బజంత్రీలతో ఊరేగింపుతో పీర్ల వరకు వెళ్లి అక్కడ పీర్లకు గంధం,దట్టి, పూలు సమర్పించి, పీర్లను దర్శించు కోవడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మతసామ రస్యానికి ప్రతీకగా మొహరం పండుగ నిరుస్తుందని భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం మాన ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజేందర్ రెడ్డి, జి.నర్సింలు, మాజీ సర్పంచ్ శంకర్, శ్రీనివాస్, గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, మానేప్ప, సిద్ధప్ప, మోహన్ రెడ్డి, పవన్ రాథోడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అవగాహన లేని ఓటర్

## ఎస్ఐఆర్ సర్వే పై అధికారుల నిర్లక్ష్యం

• వలన ప్రజల ఓట్లు పోయే ప్రమాదం సిపిఐ డివిజన్ కార్యదర్శి నర్సిములు ఆరోపణ

**జహీరాబాద్, జూలై 04( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజక వర్గంలో చేపడు తున్న ఓటర్ ఎస్ఐఆర్, సర్వే పై సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సిములు ఆరోపిస్తూ ఎస్ఐఆర్, సర్వే పై అధికారులకే సరిగ్గా అవగాహన లేదు. క్రింది స్తాయి అధికారులకు ఏమి అవగాన ఉంటింది డోర్ టూ డోర్ ఎస్ఐఆర్ ఫామ్స్ డిస్టపుట్ చేస్తున్నారు. కానీ వాటిని ఏవిదంగా నింపాలి అనేది ప్రజలకు చెప్పడం లేదు. అసలు అధికారులకే అవగాహనా లేదు మరి కొందరు చదవు కునవారు వున్నారు. మరికొందరు చదువు లేని వారు వున్నారు. మరి అట్టి ఫామ్ ను ఎవ్వరు నింపాలి బిఎల్ఓ లకు సైతం అవగానాలేదు.వారు ఫామ్ ను నింపి ఇవ్వండి అంటున్నారు. అందులో ఏకాలంలో ఏమి నింపాలో ఎక్కడ ఏమి నింపితే తప్పులు అవుతాయి అన్ని ప్రజలు అయోమయంలో వున్నారని అన్నారు. దీనివలన ప్రజల ఓట్లు పోయే ప్రమాదం ఉందని అయన అన్నారు. 2002 సంవత్సరం యొక్క ఓటర్ లిస్టులో మీపేరు మీరు ఎక్కడ ఓటు వేసినారు. అందులో మీ సీరియల్ నెంబర్ ఎంత క్రమం సంఖ్య ఎంత అప్పడు మీ అమ్మ నాన్న ల ఓటు ఎక్కడ వేసినారు. ఇలాంటి కోర్రిలు పెట్టడంవలన ప్రజలు ఏమిచేయాలో తెలియక ఇబ్బందులు పదుతున్నారు. అందుకని ఇప్పటి కైనా పై అధికారులు ఎస్ఐఆర్ పైన క్రింది స్తాయి అధికారులకు మరియూ బిఎల్ఓ లకు ఎస్ఐఆర్ పై అవగాహనా కల్పించి ప్రజలోకి వెళ్లి ప్రజలకు వివరంగా చెప్పాలని ఫారం నింపని వారికీ ఫారలు నింపి ఇవ్వాలని 2002 ఓటర్ లిస్టులు అధికారులు బిఎల్ఓ లప్పై అధికారుల నుండి లేదా ఆర్డిఓ రెవెన్యూ మునిసిపల్ కార్యాలయంలో నుండి తీసుకొవాలని అయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఎస్ఐఆర్, సర్వేలు చేపట్టాలని అయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



# దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం

. వర్ధంతి సందర్భంగా జోగిపేటలో కురుమ సంఘం నివాళులు

**అందోలు, జులై 4 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా గుర్తింపు పొందిన దొడ్డి కొమురయ్య త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జోగిపేట పట్టణ కురుమ సంఘం నాయకులు పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జోగిపేట క్లాక్‌టవర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగిపేట మున్సిపల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గొర్లకాడి మల్లేశం మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం తన ప్రాణాలను అర్పించిన దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.పట్టణ కురుమ సంఘం యువజన అధ్యక్షుడు బిర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, యువత దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాసాగోని మల్లేశం, కోశాధికారి ఊస జోగినాథ్, సలహాదారుడు ఉ దెంకాడి ఆంజనేయులు, కదల కృష్ణ, సదాశివుడు, లక్ష్మణ్, ఎం. శ్రీనివాస్, బి. ఆనంద్, ఊస శివశంకర్, శివ, తులసి తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళు లర్పించారు.



## కొమురయ్యకు నివాళులు.. కురుమల ఐక్యతకు పిలుపు

. 80వ వర్ధంతి సందర్భంగా సంఘం నాయకుల పిలుపు

**అందోలు, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకుని కన్సాన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం కురుమల ఐక్యతకు వేదికగా నిలిచింది. గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, సభ్యులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల కాపరుల సంఘం డైరెక్టర్ నవాబుగారి భూమయ్య, మాట్లాడుతూ, సమాజ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య ఆశయాలను సజీవంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కురుమలందరూ సంఘటితంగా ఉంటేనే తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. మండల కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీద విట్టల్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కురుమ సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ ఐక్యతతోనే కురుమల అభివృద్ధి సాధ్యమవుతుందని, యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కురుమల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో సంఘ భవనాల ఏర్పాటు, పశువైద్య సేవల మెరుగుదల, గొర్రెల కాపరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గొర్రెల బీమా, మేత సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యక్షులు భూమయ్య, ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్, కోశాధికారి కడెం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు రమేష్, ప్రవీణ్, కడెం గోపాల్, వివిధ గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.






## దొడ్డి కోమరయ్య స్ఫూర్తితో సామాజిక ప్రజా పోరాటాలు నిర్వహిద్దాం: కేవీపీఎస్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 4:** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కోమరయ్య వర్ధంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ..వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిందని తెలిపారు. దున్నే వాడికే భూమి అనే నినాదంతో వేలాది మంది రైతులు పోరాటంలో పాల్గొన్నారని, ఆ ఉద్యమంలో తొలి అమరవీరుడు దొడ్డి కోమరయ్య అని పేర్కొన్నారు. కడివెండి గ్రామంలో భూస్వాముల గుండాల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కోమరయ్యపై కాల్పులు జరపడంతో ఆయన అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం, అలాగే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం. శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింలు, న్యాయవాది సుభాష్, సంతోష్ కుమార్, గణపతి, సామాజిక ఉద్యమ సీనియర్ నాయకుడు కాన్సిరాం, కేవీపీఆర్ జిల్లా నాయకులు మోహన్, బాబురావు, శ్రీనివాస్, రాఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వాన కోసం రైతుల ఎదురుచూపు..!

• ఎండిపోతున్న చెరువులు, కుంటలు • చెరువుల్లో నీరు లేక బోర్లపై పెరిగిన భారం • వందల ఎకరాల్లో వేసే పంటలపై రైతుల ఆందోళన





**అందోలు, జులై 4 (ప్రజాజ్యోతి):** ఆషాఢం ప్రారంభమైనా ఆశించిన వర్షాలు కురవకపోవడంతో అందోలు మండల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అందోలు ప్రాంతంలో ఉన్న చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో ఎండిపోవడంతో చెరువులపై ఆధారపడిన వేల ఎకరాల సాగుభూమి ప్రశ్నార్థకంగా మారింది. సాధారణంగా ఈ సమయానికి నీటితో కళకళలాడాల్సిన చెరువులు ప్రస్తుతం అక్కడక్కడా చిన్న చిన్న నీటి గుంటలతోనే కనిపిస్తుండగా, రైతుల్లో నిరాశ నెలకొంది. మండలంలోని కన్సాన్ పల్లి కొండర్ చెరువు, అందోలు కొత్త చెరువు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది. పూర్తిగా ఎండిపోయిన చెరువుల వైపు చూస్తూ రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. చెరువుల్లో నీరు తగ్గిపోయిన కారణంగా చెరువుల అడుగుభాగం పూర్తిగా బయటపడింది. చెరువులోకి వరద నీరు చేరకపోవడంతో నిల్వలు అడుగంటిపోయాయి. మరోవైపు చెరువు కింద ఉన్న సాగుభూముల్లో రైతులు విత్తనాలు వేసినా, తగినంత తేమ లేక మొలకలు సరిగా రావడం లేదు. ఇప్పటికే సాగు ప్రారంభించిన రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

**బోర్లలో తగ్గుతున్న నీటిమట్టం**

చెరువులు ఎండిపోవడంతో రైతులంతా బోరు బావులపై ఆధారపడుతున్నారు. అయితే భూగర్భ జలమట్టం కూడా రోజురోజుకూ తగ్గుతుండటంతో బోరు మోటార్లు తక్కువ నీటినే ఇస్తున్నాయి. కొన్నిచోట్ల బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో సాగు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఇప్పటికే విత్తిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన వర్షపాతం**

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోంది. జూన్ నెలలో ఆశించిన మేర వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్ సాగు మందగించింది. జూలై మొదటి వారంలోనూ పరిస్థితి మారకపోవడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. వర్షాలు ఆలస్యమైతే పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

**సాగుపై పెరిగిన అనిశ్చితి**

చెరువుల నీటిపైనే ఆధారపడి పండించే వరి, మొక్కజొన్న, తదితర పంటల సాగు సందిగ్ధంలో పడింది. వర్షాభావం కొనసాగితే ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు అంటున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, దున్నకాల కోసం పెట్టుబడులు పెట్టామని, ఇప్పుడు వర్షాలు లేకపోతే తీవ్ర నష్టాలు తప్పవని వాపోతున్నారు. వర్షాభావ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వ్యవసాయ, నీటిపారుదల శాఖల ద్వారా క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించాలని రైతులు కోరుతున్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతో పాటు, పంట నష్టపోయే రైతులకు ప్రత్యేక సహాయ చర్యలు ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రకృతి కరుణిస్తేనే ఈ ఖరీఫ్ సీజన్ గట్టెక్కుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి

. నెట్ డాటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 4:** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజాభివృద్ధి, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని నెట్ డాటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ అన్నారు. శనివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెట్ డాటా సంస్థ ఆధ్వర్యంలో, యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్రశేఖర ఆచార్య సౌజన్యంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిప్పరాజు ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సర్వాంగీణ వికాసం సాధించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నెట్ డాటా సంస్థ గత పదేళ్లుగా విద్యార్థులకు విద్యా సామగ్రి, ల్యాప్‌టాప్‌లు, దివ్యాంగులకు వీల్‌చైర్లు అందించడంతో పాటు ప్రతి నెల రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరిన్ని సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జ్యోతి భూపాల్, శ్రీకాంత్, జకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వరరావు, సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు గీత గోసంగి, అమిత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



### ఎన్నికైన కాంగ్రెస్

## మండల అధ్యక్షులకు ఘన సన్మానం



**కల్హే ర్ . 4.జూలై. ప్రజా జ్యోతి** నారాయణఖేడ్: కల్హేర్, నారాయణఖేడ్ మండలాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన ఎం.శ్రీనివాస్ గౌడ్, పడాల జ్ఞానేశ్వర్ రెడ్డిలను స్థానికంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాజల్లాయూత్ కాంగ్రెస్ యువజన నాయకుడు వినోద్ పాటిల్, జీఎస్ఆర్ సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి వారికి అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గైని దేవదాస్, పి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ






**కొమురవెల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):-** మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శైలజ దేవి, ఎంపీఓ శ్రీనివాస్ శర్మ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన పారిశుధ్య సదుపాయాలు కల్పించేందుకు సానిటరీ కాంప్లెక్స్ ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ కరుణాకర్, ఈసీ బాల్ లింగం, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల
## పరిష్కారానికి తహసీల్దార్‌కు వినతిపత్రం



**మిరుదొడ్డి, జూలై 4, (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మిరుదొడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా పీఆర్సీ, ఆరు డీఏల బకాయిలు, పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటీఎస్ చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో-వన్-జీరో కింద జీతాలు విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల శాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా బాధ్యులు సీహెచ్. లోకేశ్వర్, వి. చంద్రశేఖర్, బి. కిష్టారెడ్డి, ఈ. శ్రీనివాస్, ఏకే. శ్రీనివాసచారి, ఎన్. నరేష్, రాజేశ్వర్, శివకుమార్, విద్యాసాగర్, కనకరాజు, హరికృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవలు శాశ్వతం

- 500వ గుండె శస్త్రచికిత్స మైలురాయి
- ఏడాది జీతాన్ని విరాళంగా ప్రకటించిన హరీష్‌రావు
- చిన్నారులకు ప్రాణదాతగా ఆసుపత్రిని కొనియాడిన విజయ్ దేవరకొండ







**కొండపాక జులై ,4 (ప్రజాజ్యోతి)-:** సత్యసాయి సంజీవని ఆసుపత్రిలో 500వ గుండె శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, "జీవితం డబ్బులతో కాదు.. దైవ కృపతో వస్తుంది. మనిషి శాశ్వతం కాదు.. సేవలే శాశ్వతం" అని పేర్కొన్నారు. సత్యసాయి సంజీవని ఆసుపత్రి పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు ఉచితంగా ప్రాణదానం చేస్తున్న సేవా దేవాలయమని కొనియాడారు. ఆసుపత్రి సేవల విస్తరణకు తన ఒక సంవత్సరం జీతాన్ని విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఆసుపత్రి చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సత్యసాయి సంస్థ దైవసేవకు ప్రతీక అని, ప్రజల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తున్నాయని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను పూర్తిగా ఉచితంగా అందించడం గొప్ప విషయమన్నారు. అంతకుముందు హరీష్‌రావు, విజయ్ దేవరకొండ, చైర్మన్ శ్రీనివాస్ కలిసి చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. 500 విజయవంతమైన గుండె శస్త్రచికిత్సల మైలురాయిని చేరుకున్న సత్యసాయి సంజీవని ఆసుపత్రి భవిష్యత్తులో మరింత మందికి ప్రాణదాతగా నిలవాలని అతిథులు ఆకాంక్షించారు.

### సాంఘిక సంక్షేమ బాలుర
# గురుకుల కళాశాలల్లో తక్షణ ప్రవేశాలకు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ రఘునందన్ రావు

**మిరుదొడ్డి, జూలై 4,(ప్రజాజ్యోతి):** సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల జూనియర్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో తక్షణ ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ రావు తెలిపారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల--పెద్ద చెప్యాల కూడలిలోని గురుకుల కళాశాలలో ఆయన మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలోని అల్వాల, హుస్నాబాద్, చేర్యాల, చిన్నకోడూరు, కొండపాక, కోహెడ, వర్గల్ ప్రాంతాల్లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర



గురుకుల జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు మిరుదొడ్డి మండలం అల్వాల--పెద్ద చెప్యాల కూడలిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు నేరుగా హాజరుకావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గురుకుల విద్యా సంస్థల్లో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రిన్సిపాల్ రఘునందన్ రావు కోరారు.

### దొడ్డి కొమురయ్య అమరత్వం
# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తి

- యువత ప్రజా హక్కుల పరిరక్షణకు ముందుకు రావాలి: చెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1946 జూలై 4న నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని తెలిపారు. ఆయన త్యాగం తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం అనంతరం రైతాంగ ఉద్యమం మరింత ఉధృతమై, వెట్టిచాకిరి నిర్మూలనతో పాటు భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన పోరాటాలకు బలమైన పునాది ఏర్పడిందన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, భూమిలేని పేదలకు భూమి అందించడం, గ్రామీణ ఉపాధికి భరోసా కల్పించడం, సామాజిక న్యాయం సాధించడం పాలకుల బాధ్యత అని అన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను యువత



అధ్యయనం చేసి ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, నాయకులు కర్రోళ ఎల్లయ్య, ఎం.డి. గోరిమియా, పాకనాటి బాలు, గాంధారి శ్రావణ్ చారి, గూడెం ఎల్లయ్య, ఏనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

- తపస్ జిల్లా అధ్యక్షుడు చిలుముల మురళీధర్

**తొగుట, జులై 04 (ప్రజాజ్యోతి):** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని తపస్ జిల్లా అధ్యక్షుడు చిలుముల మురళీధర్ పేర్కొన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తొగుట ఎమ్మార్వో కు ఉపాధ్యాయులతో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయడ ప్రభుత్వానికి ఎంత మాత్రం తగదని, సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉద్యోగ ఉపాధ్యాయులకు 51 శాతం పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా




సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి, ఓపిఎస్ ను అమలు చేయాలని, విద్యా శాఖలో వెంటనే 190 జీవోను అమలుపరచాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని అందించి మినిమం టైం స్కేల్ ను అమలు చేయాలని పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే విడుదల చేయాలని , ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్ కార్డ్ ల విషయంలో పారదర్శకత పాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశల వారి ఉద్యమంలో భాగంగా శనివారం తొగుటమండల కేంద్రంలో ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పెరుగు మల్లేశం, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రెడ్డి రవీందర్ రెడ్డి, బిల్దే రాజేశం, ఉపాధ్యాయులు భగవాన్, మురళీధర్, శ్రీనివాస్, మల్లేశం, నర్సింహారెడ్డి, కనకయ్య, లక్ష్మణ్, విశ్వరూపం, బ్రహ్మం, శంభు రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- సీజనల్ వ్యాధులపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- సీఎస్ ఆదేశాల అమలుకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**సిద్ధిపేట,జులై 04 ,(ప్రజాజ్యోతి):** రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. వానాకాలం-2026 సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయం నుంచి ప్రజారోగ్యం వరకు పలు కీలక అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని, ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రుల్లో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు,






అంబులెన్స్ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను నాణ్యతతో అమలు చేయాలని, ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఫేషియల్ రికగ్నిషన్, డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ద్వారా పథకం అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. సీఎస్ ఆదేశాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లాలో వానాకాల సీజన్‌కు పూర్తి స్థాయిలో సన్నద్ధత చేపట్టినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రైతు రిజిస్ట్రీ నమోదును వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నివారణపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి సరూపారాణి, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి శాస్త్రి, డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లా ప్రణాళిక అధికారి దశరథ్, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో ఘనంగా దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి

- ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్

**చేర్యాల,జూలై04(ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని శనివారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందే అశోక్, ఒగ్గు మల్లేశం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో "దున్నేవాడికే భూమి" అనే నినాదంతో 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో



4500 మంది కమ్యూనిస్టులు రక్త తర్పణం చేశారని తెలిపారు. రైతుల ధాన్యాన్ని దోచుకున్న దేశ్‌ముఖ్ దొరలు, నిజాం రజాకార్లను ఎదిరించి దొరల గడీలను కూల్చిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. "తెలంగాణ భగత్‌సింగ్, చేగువేరా" అని ఆయనను అభివర్ణించారు. రైతుల పోరాటంలో ముందు వరుసలో నిలిచిన దొడ్డి కొమురయ్యపై రజాకారులు జరిపిన కాల్పుల్లో నేలకొరిగి తెలంగాణ తొలి అమరుడిగా చరిత్రలో నిలిచారని వారు గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు కామల్ల అనిల్, శివగారి అంజయ్య, ఈరి భూమయ్య, యాట భిక్షపతి, బండారి అంజయ్య, సూర్న శ్రీకాంత్, అందె చందు, శెట్టె బాపురాజు, తిగుల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల కోర్టును సందర్శించిన సిద్దిపేట జిల్లా జడ్జి

- పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం




**చేర్యాల, జూలై 04(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సుదర్శన్ శనివారం చేర్యాల కోర్టును సందర్శించారు. కోర్టు పరిసరాలను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్, పెండింగ్‌లో ఉన్న పాత కేసులను త్వరితగతిన పరిష్కరించాలని చేర్యాల కోర్టు జడ్జి బానోతు శ్రీరామ్‌కు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా జడ్జి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరే వీరమల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్, ఆరే మహేందర్, బి.మనోహర్, నీరటి రాజలింగం, పొన్నం సురేష్, డి.ప్రశాంత్, బి.ప్రసాద్, జనగామ జిల్లా న్యాయవాదులు, పోలీస్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### రోజువారీ లక్ష్యాలు
## తప్పనిసరిగా పూర్తి చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్



**సిద్ధిపేట,జులై 04 ,(ప్రజాజ్యోతి):** కస్టమ్ మిల్డ్ రైస్ డెలివరీలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. జిల్లాల వారీగా, రైస్ మిల్లుల వారీగా రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి వాటిని ఖచ్చితంగా సాధించేలా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సిద్దిపేట కలెక్టరేట్‌లో శనివారం డైరెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ , పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎఫ్‌సీఐ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సీఎంఆర్ డెలివరీలు, గోదాముల్లో స్థల లభ్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమీక్ష సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాల సాధనపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి రోజువారీ పురోగతిని సమీక్షించాలని సూచించారు. డెలివరీల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. ఎఫ్‌సీఐ అధికారులు స్టాక్ అలాట్‌మెంట్‌లు, ఆన్‌లైన్ అనుమతులు, వింగ్స్ బుకింగ్‌లు, గోదాముల్లో స్థల కేటాయింపు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక పరిమాణంలో సీఎంఆర్ సిద్ధంగా ఉంచిన, ఎక్కువ సామర్థ్యం కలిగిన రైస్ మిల్లులకు అదనపు స్టాక్‌లు, బెడ్లు కేటాయించి డెలివరీలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లాకు సమీపంలోని ఎఫ్‌సీఐ గోదాములను సమర్థంగా వినియోగించడం ద్వారా రవాణా దూరాన్ని తగ్గించి డెలివరీలను వేగవంతం చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు అవసరమైన హమాలీలు, రవాణా వాహనాలు, పని వేళలను పెంచుకొని రోజువారీ లక్ష్యాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి తనుజ, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ గోపీకృష్ణతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమానికి
## పెద్దపీట వేసిన రేవంత్ సర్కార్

- చేర్యాలలో ఉచిత పత్తి విత్తనాలు, సబ్సిడీ కందుల పంపిణీ




**చేర్యాల, జూలై 04(ప్రజాజ్యోతి):** అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలతో శనివారం చేర్యాల పట్టణంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు, సబ్సిడీతో కందులు అందించారు. చేర్యాల పట్టణంతో పాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, పట్టణ కార్యదర్శి చింతల మల్లేశం, సందిటి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని రైతులకు విత్తనాలు అందజేశారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తపస్ మండల అధ్యక్షుడు ఎస్.మధుసూదన్



**పరిగి, జూలై 04 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పరిగి మండల తపస్ అధ్యక్షుడు మధుసూదన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పరిగి మండల తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని వెంటనే పీఆర్సీ అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి సాయిబాబా, అధ్యక్షులు శివకుమార్, తపస్ జిల్లా బాధ్యులు బుచ్చలింగం, చంద్రమౌళి, మండల బాధ్యులు ప్రసాద్, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, రాంబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ చౌరస్తాలో స్వామి వివేకానంద 124వ వర్ధంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై 4,(ప్రజా జ్యోతి) :** స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత జాతి గర్వించదగ్గ మహనీయుడు, యువతకు చిరస్థాయి స్ఫూర్తి ప్రదాత, పూజ్య స్వామి వివేకానంద 124వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చిలుకనగర్ అఖిలపక్ష నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువజనులు, అభిమానులు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ముఖ్య సలహాదారులు ముకల రామకృష్ణ చైర్మన్ కటకం సంజయ్, వ్యవస్థాపకులు ఠాకూర్ ఉమేష్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్ మాజీ అధ్యక్షులు ముక్కాలా హరికృష్ణ ముదిరాజ్, ముష్యం జయ చందర్ సకినాల ప్రసాద్, చిలువేరు సత్యనారాయణ, విశ్వనాథ్ శరత్, అఖిల్, నాని, మల్లేష్, లక్ష్మణ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉషోదయ కాలనీలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవ మహోత్సవాలు






**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి) :** గాజులరామారం పరిధిలోని ఉషోదయ కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించిన బ్రహ్మోత్సవ మహోత్సవాల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వారి కృపా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షం నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

# ప్రజల కోసం బ్రతికిన వీరుడు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 79వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి రంగా సామాన్య ప్రజలతో నిలబడి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ధైర్యవంతుడైన నాయకుడిగా స్మరించబడతారు అని తెలియజేశారు. న్యాయం పట్ల ఆయనకున్న నిబద్ధత, పేదల పట్ల ఆయనకున్న శ్రద్ధ, ఆయన నిర్భయ నాయకత్వం అసంఖ్యాక ప్రజల హృదయాలలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెట్టాయి అని గుర్తు చేశారు. ఆయన స్మృతికి మన హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, ప్రజా సేవ, ధైర్యం, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత అనే ఆయన ఆదర్శాల నుండి స్ఫూర్తిని పొందుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంట నగరాల కాపు సంఘం అధ్యక్షులు మిరియాల రాఘవ రావు , మాజీ కార్పొరేటర్లు సుజాత, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు లచ్చి బాబు, మల్లేశ్వరరావు, శ్రీధర్, బోనం నాయుడు, ప్రసాద్, రంజిత్, భాస్కరరావు, వెంకట్రావు, పవన్, చంటి, వెంకటేశ్వరరావు, సతీష్, భాను, నవీన్, పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనకు పోరాటాలే నిజమైన నివాళి

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య



**పరిగి, జూలై 04 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకుని పరిగి పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఎర్రజెండాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తన ప్రాణాలను పణంగా పెట్టి భూస్వామ్య, దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత యోధుడని అన్నారు. పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. నేడు దేశంలో రైతులు, కూలీలు, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక చట్టాల బలహీనీకరణ, పేదల భూములపై దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల హక్కులను కాపాడుతూ సామాజిక న్యాయం సాధించేందుకు దొడ్డి కొమరయ్య ఆశయాల స్ఫూర్తితో మరింత ఐక్యంగా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య త్యాగాన్ని స్మరించుకోవడం అంటే కేవలం పూలమాలలు వేయడం కాదని, ఆయన కలలుగన్న దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే నిజమైన నివాళి అని ఎం. వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ హబీబ్, లాలప్ప, రాంచంద్రయ్య, మహబూబ్, ప్రశాంత్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య





- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ
- దొడ్డి కొమరయ్యకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**కొత్తూర్ జులై 04 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తొలి వీరయోధుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, రైతు హక్కుల కోసం ఆయన ప్రాణాలు అర్పించారన్నారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నాల గణేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కడాల శ్రీశైలం,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశాల భీమయ్య, దామోదర్ రెడ్డి,ఉమా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి





- ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి హక్కు
- ప్రగతి నగర్ వన్ బస్తీ అధ్యక్షుడు మాచర్ల విష్ణు

**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ లో బూతులు 604,605,606 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, బి ఎల్ ఓ లు సరిత, అరుంధతి, సునీత, బిల్ కలెక్టర్ రమేష్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# అర్హులైన వారి ఓట్లు తొలగించవద్దు వన్ ఓటు వన్ నేషన్ విధానాన్ని అమలు చేయండి

### జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓ బి సి జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ జూలై 4(ప్రజా జ్యోతి) :** ఆర్‌జికే కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ఐఆర్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు కూడా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో చాలా తప్పులు ఉన్నాయని ఎస్ ఐ ఆర్ సందర్భంగా బూతుల వారిగా లొకేషన్ వారీగా జాబితాను సరిచేయాలని హారులైన ఓట్లు తొలగించకుండా చూడాలని ఒకే ఓటు ఒకే నేషన్ ఉండాలని అన్నారు అర్జికి స్పందించిన జి సిఎంసి కుత్బుల్లాపూర్ జోన్ కమిషనర్ సుంకేష్ కుమార్ స్పందించి తప్పులు లేకుండా ఓటర్ జాబితాను సరి చేస్తామని బి ఎల్ ఓ లకు రాజకీయ పార్టీ బీఎల్ఏలు సహకరించాలని భారత దేశ జాతీయ ఎన్నికల కమిషనర్ నిబంధనలను ఆదేశాలను పాటిస్తూ స్వచ్ఛందంగా పనిచేస్తుందని అన్నారు.

### వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా

# ఘన నివాళులు అర్పించిన జిల్లా గణేష్ నేత





**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి) :** వంగవీటి మోహనరంగ జయంతి సందర్భంగా నివాళ్ళు అర్పించిన జిల్లా గణేష్ నేత . ఉమ్మాడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ప్రముఖ నాయకుడిగా పేరుగాంచిన వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా, నేడు ఆల్విన్ డివిజన్ ఎల్లమ్మబండలో వంగవీటి మోహన్ రంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్లోని అధ్యక్షులు శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత కార్యకర్తలతో కలిసి ఆయనకు నివాళ్ళు అర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేసి పేదల సంక్షేమం, భూమి పట్టాల పంపిణీ, ప్రజల సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టి, ప్రజా సమస్యలు తీర్చి ప్రజల కోసం బ్రతికిన గొప్ప నాయకుడు,వంగవీటి రంగా జయంతి మరియు వర్ధంతి ప్రతి సంవత్సరం అనేక మంది అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులు అర్పిస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ సత్యనారాయణ రూబెన్ రెహన్ సీనియర్ నాయకులు, మహిళలు, కాలనీవాసులు, అభిమానులు,యువకులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటానని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ జనతా నగర్ శ్రీరామ యూత్ గల్లీలో డ్రైనేజీ మ్యాన్ హోళ్ళు దెబ్బతిన్నాయని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఆ ప్రాంతానికి వెళ్లి హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్ బి సూపర్వైజర్ ను పిలిపించి సమస్యను వివరించారు. ఎలుకల వల్ల మ్యాన్ హోల్ పూర్తిగా మట్టితో నిండడం వల్ల డ్రైనేజీ పొంగుతుందని స్థానికులు వివరించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ వాటర్ వర్క్స్ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా చాలా రోజులుగా అక్కడ వీధి లైట్ వెలగడం లేదని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు మాజీ కార్పోరేటర్ దృష్టికి తీసుకెళ్లగా అక్కడికక్కడే జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి లైట్‌ను పునరుద్ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, రాజు, కృష్ణ, నాయకులు కేదార్ మాణిక్, రవీందర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకురాలు లక్ష్మీ భర్త లక్ష్మీనారాయణాను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 4, (ప్రజాజ్యోతి) :** రామంతాపూర్ డివిజన్‌లోని అరవింద్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు లక్ష్మి (భర్త: లక్ష్మీనారాయణ) అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా చూడాలని సంబంధిత వారికి సూచించారు. ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి ఐఐఐటీలో విద్యార్థి అనిరుద్ ఆత్మహత్య

- ఆరో అంతస్తు నుంచి దూకి బీటెక్ విద్యార్థి బలవన్మరణం
- అనారోగ్యం, కుటుంబ సమస్యలే కారణమా
- ఖమ్మం జిల్లా విద్యార్థిగా గుర్తింపు



**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ గచ్చిబౌలిలోని ఐఐఐటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ భవనం ఆరో అంతస్తు నుంచి దూకి అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడు ఖమ్మం జిల్లాకు చెందిన అనిరుద్(20)గా పోలీసులు గుర్తించారు. అతడు బీటెక్ కంప్యూటర్ సైన్స్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యం,కుటుంబ సమస్యలతో బాధపడుతున్నట్లు ప్రాథమికంగా తెలిసింది. శనివారం తెల్లవారుజామున తాను ఉంటున్న హాస్టల్ బిల్డింగ్ ఆరో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఖమ్మంలో ఉన్న తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థి మృతితో తోటి విద్యార్థులు, సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు.

# విద్యార్థి నులకు లయన్స్ క్లబ్ హోప్ ఫౌండేషన్ చేయూత

కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి) :** విద్యాలో రాణిస్తున్న అక్క చెల్లెళ్ల కు రుత్విక, హర్షిణి లకు లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ ఫౌండేషన్ ద్వారా రూ 40,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. శనివారం హోప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని హర్షణికి నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వడ్ల విష్ణుమూర్తి, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.చిన్నారులు కూకట్ పల్లిలోకి ఒక ప్రైవేట్ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్నారు.

## 49వ డివిజన్ సంతోష్ నగర్ లో రూ. 44 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ కార్పొరేషన్, జులై 4(ప్రజాజ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ సంతోష్ నగర్ లోని సంతోషిమాత రోడ్ లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 41 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు ఈరోజు ఘనంగా






శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సంతోష్ నగర్ లోని సంతోషిమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ తో పాటు కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ,49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి -ప్రకాష్ బీజేపీ కార్పొరేటర్లు,పార్టీ నాయకులు, బీజేపీ శ్రేణులు, 49వ డివిజన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన బండి సంజయ్

కథలాపూర్, జులై 4(ప్రజాజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం కథలాపూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపన చేశారు. మండలంలోని



గంభీర్పూర్ రూ. 4.5 లక్షలు, పోసానిపేట రూ. 5 లక్షలు, దుంపేట రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణపనులకు జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ కలిసి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మెన గ్రామంలో బీజేపీ నాయకుడు పిడుగు ఆనంద్ రెడ్డి, దుంపేట సర్పంచ్ మల్యాల రమేష్, సిరికొండలో ముంజ కైలప్, మల్యాల శ్రీనివాస్, అల్లోట్ ప్రమోద్‌లను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, మాజీ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు ప్రతాప్, మహేష్, శివ, అనిల్, శ్రీకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి ఎంపిటిసి వ్యవస్థ రద్దు చేస్తే రాజకీయ నిరుద్యోగులు పెరిగే ప్రమాదం ఉంది : నల్ల శ్యామ్ మాజీ సర్పంచ్ రాపల్లి

(గొల్లపెల్లి జూలై 4 ప్రజాజ్యోతి) గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్ మాట్లాడుతు రాష్ట్రంలో జడ్పీటీసీ ఎంపీటీసీ వ్యవస్థను రద్దు చేసే



అంశంపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి గ్రామీణ ప్రాంతాల అభివృద్దిలో కీలక పాత్ర పోషిస్తున్న జడ్పీటీసీలు ఎంపీటీసీల వ్యవస్థను తొలగిస్తే స్థానిక ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదిక బలహీనపడే అవకాశం ఉందని వారు అభిప్రాయ పడుతున్నారు అలాగే ఈ పదవులు లేకపోతే ప్రజాసేవలో కొనసాగుతున్న అనేక మంది స్థానిక నాయకులు రాజకీయంగా అవకాశాలు కోల్పోయి రాజకీయ నిరుద్యోగుల సంఖ్య పెరిగే పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొంటున్నారు గ్రామీణ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవాలని స్థానిక సంస్థలను రద్దు చేయడం కంటే వాటి అధికారాలు నిధులు బాధ్యతలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఈ అంశంపై ప్రభుత్వం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్ అన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

ఇల్లంతకుంట జూలై 4(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని తెలంగాణ సంఘేక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TGSWREIS )ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 6న బద్దెనపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల /కళాశాల(TGSWRS /JC (GIRLS) నందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు TGSWRS/JC (G). ఇల్లంతకుంట ప్రిన్సిపల్ సి ఎచ్ సంధ్యారాణి శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హత గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు జిరాక్స్ కాపీల సెట్లను వెంట తీసుకొని రావాలని కోరారు

## సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు

బీర్‌పూర్, జూలై 4 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం వర్షాకాలంలో వచ్చే మండల పరిధిలోని అందరూ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమావేశంలో అధికారులు స్పష్టం చేశారు. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని తాగేలా అవగాహన కల్పించాలని, గ్రామాలలోని ఆశా కార్యకర్తలు,





సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు సీజనల్ మరియు అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, మరియు సూపర్‌వైజర్‌లు పాల్గొని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. గ్రామాలలోని వీధులు, డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేయాలని, ఇండ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలని ఏఎన్ఎంలు నిరంతరం ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేసి గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## నిజాయితీపరుడైన మున్సిపల్ డ్రైవర్

మెట్‌పల్లి, జూలై 4, ప్రజా జ్యోతి: నిజాయితీకి నిదర్శనంగా నిలిచే ఘటన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. చెత్తలో పడిపోయిన బంగారు ముక్కుపుడకను ఎంతో శ్రమించి వెతికి పట్టుకుని యజమానికి అప్పగించిన మున్సిపల్ ఆటో డ్రైవర్‌ను స్థానికులు అభినందించారు. మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన అంగిడి జల అనే మహిళకు చెందిన బంగారు ముక్కుపుడక అనుకోకుండా ఇంటి చెత్తతో పాటు మున్సిపల్ చెత్త సేకరణ ఆటోలో పడిపోయింది. విషయం గుర్తించిన మహిళ వెంటనే విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఆటో డ్రైవర్ కంపెల్లి రమేష్కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన డ్రైవర్ రమేష్ డంపింగ్ యార్డుకు తరలించిన చెత్తను ఎంతో ఓర్పుతో క్షుణ్ణంగా వెతికి చివరకు బంగారు ముక్కుపుడకను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధిత మహిళ అంగిడి జలను మున్సిపల్ కార్యాలయానికి పిలిపించి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆమెకు ముక్కుపుడకను అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ కంపెల్లి రమేష్ నిజాయితీని పలువురు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల రాజ్‌కుమార్, జవాన్లు ముజీబ్, నరేష్, నిజాం, శేఖర్, మున్సిపల్ కార్మిక



సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, శ్రీను, అనిల్, సంజీవ్, రాజగోపాల్, లక్ష్మీరాజం, కుమార్, రాజం, రాము, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

### స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామస్తులు మూడపల్లి బస్ స్టాండ్ నుంచి బారి ర్యాలీ

### రూ. 200 కోట్లతో 2600 మందికి వసతి తో కూడిన విద్య

వేములవాడ,జులై,04:ప్రజాజ్యోతి. వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం లోని ముడపెల్లి గ్రామంలో శనివారం రోజున వేములవాడఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి యుంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్ భూమి పూజ చేశారు వారు ఈ సందర్భముగా మాట్లాడుచు యంగ్ ఇండియాఇంటిగ్రేటెడ్,స్కూల్,వేములవాడనియోజకవర్గనికిఒకమణిహారంగా నిలుస్తుంది. గత పది సంవత్సరాలలో పడవు పడ్డ పనులను ప్రజా ప్రభుత్వంలో ముందుకు సాగుతున్నాయి ప్రజల ఆశీర్వాదం వల్ల గెలిచిన నేను ఆనాడు కోట్లాడిన వాటిని 95 శాతం పూర్తి చేశాం త్వరలోనే చందుర్తి మోత్కూరావు పేట రోడ్డుకు భూమి పూజ చేసుకుందాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య విధానంలో సమూల మార్పులు చేస్తున్నారు పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారు గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందజేస్తున్నాం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 2600 మందికి విద్య అందించడం జరుగుతుంది ఈ భవనాన్ని 16 నెలల్లో పూర్తి చేస్తాం ఐటీఐలను ఏటీసిలుగా మారుస్తున్నాం రుద్రంగి మండల కేంద్రంలో ఏటీసి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుందాం హైదారాబాద్ డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నాం మొన్ననే ఆరుట్ల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేసుకున్నాం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేతన్నలకు కోటి చీరలను ఆర్డర్ ఇచ్చాం గత ప్రభుత్వం పెట్టిన 300 కోట్ల బకాయిల విడుదల చేశాం రాజన్న ఆలయాన్ని 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారు గత ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయాన్ని



అభివృద్ధి చేస్తానని మాట తప్పింది 50 ఏళ్లలో చేయని రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి వేములవాడ నియోజకవర్గనికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం గతంలో కేవలం ఎన్నికల్లో లబ్ది కోసం మాత్రమే భూమి పూజ శంకుస్థాపన చేశారు భీమారం మేడిపల్లి కథలాపూర్ మండలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి ముఖ్యమంత్రి రేవంత్ ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటారు ఆనాడు పిసిసి హోదాలో రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల్లో బస చేసి వారి సమస్యలు గుర్తించారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారి తో నాకు ఉన్న చొరవ తో ఆనాడు డబుల్ రోడ్డు నిర్మాణం చేశారు మళ్ళీ ఈనాడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో వేములవాడ సిరికొండ వరకు 3 లైన్ల రోడ్డు మంజూరు చేశారు త్వరలోనే కొనరవుపేట మండల పరిధిలో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నాం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి ఇచ్చిన వారి సహకారం మరువలేనిది రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 1000 కోట్ల పనులు జరుగుతున్నాయి మొన్నటి రాజన్న సిరిసిల్ల జిల్లా వరి ధాన్యం కొనుగోలు సమయంలో గతంలో కంటే 1 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఎక్కువ చేశాం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం మర్రిపల్లి లో 40 ఎకరాల స్థలంలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు రైతులకు భూసార పరీక్షలు చేసేందుకు వీలుగా రైతు విజ్ఞాన కేంద్రం ఉపయోగపడుతుంది రాజన్న ఆలయ అభివృద్ధి లో పాత ఆలయాన్ని అలాగే ఉంచుతున్నాం రాజన్న ఆలయాన్ని ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో అభివృద్ధి విస్తరణ చేస్తున్నాం.

## ఎం.ఆర్.పి.ఎస్,32వ,ఆవి ర్భావ సభను విజయవంతం చేయండి

వేములవాడ,జులై,04:ప్రజాజ్యోతి. ములవాడబస్టాండ్,తిప్పాపురం తెలంగాణ తల్లివిగ్రహం వద్దమందకృష్ణ మాదిఆదేశాలమేరకురాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ మాట్లా డుతూగొ,టూ,విలేజ్,కార్యక్రమం విజ యవంతం చేసుకుని జూలై 7న ఎమ్మా ర్పీఎస్ 32 ఆవిర్భావదినోత్సవంఘనం గాజరపాలనిఎమ్మార్పీ ఎస్,శ్రేణులకుపిలుపునిస్తున్నాం. ఉద్యమ ఫలితాలు ఎస్సీల ఏబిసిడి వారికి కన్నా పొలాలను చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు దక్కే విధంగా ఉన్నంత స్థాయి చదువులు చదివి 9 శా తం రిజర్వేషన్ పొలాలను ప్రతి మాదిగ పోరుడికి దక్కే విధంగా చూడాలి విద్యా ఉద్యోగం రాజకీయ సంక్షేమపథకాలలో కూడా మన వాటా వినియోగం చేసుకో వాలని రానున్న భావితరాలకు ఎమ్మా ర్పీఎస్ ఉద్యమాన్ని మరింత శక్తివం తంగా ఎదిగి గ్రామీణ స్థాయిలో ఉన్న మాదిగ యువతరాన్ని ప్రోత్సహించాలి మనం చేసిన 32 ఏళ్ల ఉద్యమ స్ఫూర్తి ని ప్రతి గ్రామంలో కొనియాడే విధంగా అవగాహన పెంచాలని చెప్పి పిలుపుని స్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవునూరు ప్ర



భాకర్ మాదిగ ఎమ్మెస్పీ పార్టీ జిల్లా అ ధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందు ల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ కో ఇ న్చార్జి ఆనంద్ మాదిగ తిప్పాపురం కౌ న్సిలర్ శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రతాప్ మాదిగ నవీను కుమార్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



## గజసింగ వరం లో శానిటై జేషన్ కిట్ల పంపిణీ

గంభీరావుపేట జూలై 4 (ప్రజా జ్యోతి); గంభీరావుపేటమండలంలోని గజసింగవరం గ్రామంలో శనివారం క్రిబ్ కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేశారు. సహకార వారోత్సవాలను పురస్కరించుకొని గంభీరావుపేట సింగిల్ విండో పరిధి గజసింగ వరంలో క్రిబ్ కో ఎరువుల కంపెనీ ప్రతినిధులు కిట్లను అందించారు. స్వచ్చత లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సెంటర్, గ్రామ పంచాయతీకు డస్ట్ బీన్ డబ్బాలు, కెమికల్ పాకెట్స్, బ్లీచింగ్, కార్మికుల కు హ్యాండ్ గ్లౌజ్ తదితర శనిటైజేషన్ సామాగ్రిని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, తాశీల్దార్ మారుతి రెడ్డి, క్రిబ్కో కరీంనగర్ జిల్లా మేనేజర్ కాశోజు హరీష్, సింగిల్ విండో సీఈఓ రాజిరెడ్డి, ఉప సర్పంచు భాస్కర్, డైరెక్టర్ లు బోయిని నర్సయ్య, చెరుకూరి మురళి, రైతులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి: తపస్ డిమాండ్

రాయికల్, జూలై 04 (ప్రజా జ్యోతి) ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం



మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆరు డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, పెండింగ్ ఆర్థిక బకాయిలను ఆలస్యం చేయకుండా మంజూరు చేసి విడుదల చేయాలని వారు కోరారు.


ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, జిల్లా నాయకులు కె. రజనీకాంత్, వి. మధు, మండల ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్, నాయకులు కె. రమేష్, శ్రీనివాస్, ఆర్. జయదేవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా దంచికొట్టిన వర్షం

### సగటున 25.4 మి.మీ నమోదు

### సాధారణ స్థితిలోనే ఈ సీజన్ మొత్తం వర్షపాతం

వేములవాడ,జులై,04:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా వరుణుడు ప్రతాపం చూపాడు. రోజంతా పలుచోట్ల విస్తారంగా, మరికొన్ని చోట్ల భారీగా వర్షం కురిసింది. జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. శనివారం ఉదయానికి జిల్లా సగటు వర్షపాతం 25.4



MANDAL WISE INTEGRATED RAINFALL OF THE RAJANNA SIRCILLA DISTRICT AS ON 04.07.2026

| Sl No. | Mandal | Today's Rainfall (mm) | | | Cummulative Rainfall from 1st June to till today (in mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Actual | Normal | Deviation (%) | Previous Year Actual (2025-26) | Current Year Actual (2026-27) | Normal | Current year deviation over normal (%) | Current year status |
| 1 | Rudrangi | 8.7 | 4.9 | 77 | 97.8 | 110.1 | 169.8 | -35 | Deficient |
| 2 | Chandurthi | 19.5 | 3.1 | 529 | 115.9 | 167.7 | 181.0 | -7 | Normal |
| 3 | Vemulawada_Rural | 16.8 | 3.9 | 330 | 94.5 | 142.2 | 159.8 | -11 | Normal |
| 4 | Boinpalle | 18.2 | 3.3 | 451 | 77.1 | 127.8 | 143.3 | -11 | Normal |
| 5 | Vemulawada | 38.1 | 3.7 | 929 | 106.2 | 157.0 | 163.0 | -4 | Normal |
| 6 | Sirsilla | 26.1 | 4.5 | 480 | 107.8 | 119.1 | 159.7 | -25 | Deficient |
| 7 | Konaraopeta | 33.1 | 2.5 | 1224 | 133.1 | 162.4 | 138.5 | 17 | Normal |
| 8 | Veernapalle | 33.3 | 2.0 | 1565 | 113.7 | 184.9 | 144.0 | 28 | Excess |
| 9 | Yellareddypeta | 28.6 | 3.1 | 822 | 109.0 | 117.2 | 141.4 | -17 | Normal |
| 10 | Gambhiraopeta | 22.0 | 4.2 | 423 | 125.7 | 126.5 | 138.9 | -9 | Normal |
| 11 | Mustabad | 28.3 | 3.3 | 757 | 120.1 | 99.6 | 119.0 | -16 | Normal |
| 12 | Thangallapalle | 29.5 | 4.5 | 555 | 137.5 | 105.9 | 163.3 | -35 | Deficient |
| 13 | Ellanthakunta | 28.4 | 4.0 | 610 | 151.3 | 83.2 | 122.5 | -32 | Deficient |
| | District Average | 25.4 | 3.6 | 606 | 114.6 | 131.0 | 149.6 | -12 | Normal |

Remarks: Total (13) Manual and (21) Automatic Rainguages are existing in this District. The rainfall recorded by 8.30 am on every day will be integrated (Average of MRG and AWS) mandal wise by the TGDPS, Hyd and communicated through its website every day by 11.00am.

| Sl No. | Current year Status description | No. of Mandals |
|---|---|---|
| 1 | Large Excess (+60% & above) | 0 |
| 2 | Excess ( +20% to +59%) | 1 |
| 3 | Normal (-19% to +19%) | 8 |
| 4 | Deficient (-20% to -59%) | 4 |
| 5 | Large Deficient (-60% to -99%) | 0 |
| 6 | No Rain (-100%) | 0 |
| | Total Mandals | 13 |

Chief Planning Officer
Rajanna Sircilla

మి.మీ గా నమోదైంది. సాధారణంగా ఈ రోజున కురవాల్సిన 3.6 మి.మీ వర్షపాతంతో పోలిస్తే ఇది ఏకంగా 606 శాతం అధికం కావడం విశేషం. జిల్లాలోని మొత్తం 13 మండలాల్లోనూ వానాకాలం ఊపందుకుంది. మండలాల వారీగా వివరాలు..అత్యధికంగా వేములవాడలో 38.1 మి.మీ వర్షపాతం నమోదు కాగా, వీర్నపల్లిలో 33.3 మి.మీ, కోనరావుపేటలో 33.1 మి.మీ, తంగళ్లపల్లిలో 29.5 మి.మీ చొప్పున వర్షం కురిసింది. అత్యల్పంగా రుద్రంగి మండలంలో 8.7 మి.మీ వర్షపాతం నమోదైంది. జూన్ 1 నుండి ఇప్పటివరకు జిల్లాలో కురిసిన మొత్తం వర్షపాతం వివరాలను పరిశీలిస్తే, జిల్లాలో ఇప్పటివరకు 131.0 మి.మీ వాస్తవ వర్షపాతం నమోదైంది. ఈ సమయానికి జిల్లా సాధారణ వర్షపాతం 149.6 మి.మీ ఉండాలి. సాధారణ వర్షపాతంతో పోలిస్తే ప్రస్తుతం -12 శాతం లోటు ఉన్నప్పటికీ, వాతావరణ శాఖ నిబంధనల ప్రకారం ఇది సాధారణం కేటగిరీగానే పరిగణించబడుతుందని అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి నమోదైన 114.6 మి.మీ తో పోలిస్తే ఈసారి వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి.

## విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అమలు

### ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాలల సమీక్షలు నిర్వహించాలి

పెద్దపల్లి ప్రతినిధి జూలై 04 ప్రజా జ్యోతి; జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యా ప్రమాణాల పెంపునకు పటిష్టమైన కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం నిర్వహించిన ప్రాథమిక ఉపాధ్యాయుల డీఆర్పీ బృందం సమీక్ష సమావేశంలో, గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రాథమిక స్థాయి విద్యార్థుల తరగతి వారీ అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, పాఠశాల స్థాయి



సమీక్షలను క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు అధికంగా ఉన్న ఐదు ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను ప్రతి నెల సమీక్షిస్తూ, అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, విద్యా ప్రమాణాల పెంపు, సమర్థవంతమైన బోధన, అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరిచే దిశగా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి శారద, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) షేక్, అలోకిట్ పర్యవేక్షకులు, ప్రాథమిక స్థాయి డీఆర్పీ బృందం పాల్గొన్నారు.

# బెటాలియన్‌లో వాహన స్పేర్స్ పార్ట్‌లు వేలం

**సత్తుపల్లి జూలై04(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 15వ పటాలము, బి–గంగారం, పరిధిలోని పనికిరాని వాహన స్పేర్ పార్ట్స్, పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, వినియోగించిన ఇంజిన్ ఆయిల్‌ను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు, పటాల కమాండెంట్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం, వేలం ద్వారా విక్రయించనున్న సామగ్రిలో వాహనముల స్పేర్ పార్ట్స్ (ప్లాస్టిక్తో సహా) 1,512 వస్తువులు, పాత బ్యాటరీలు 91, పాత టైర్లు మరియు ట్యూబులు 104, వినియోగించిన ఇంజిన్ ఆయిల్ 1,163.80 లీటర్లు ఉన్నాయి. ఆసక్తి గల స్పేర్ పార్ట్స్, పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు వినియోగించిన ఇంజిన్ ఆయిల్ కొనుగోలు చేసి విక్రయించే వ్యాపారులు జులై 06 ఉదయం 10.00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 15వ పటాలము, బి–గంగారం, సత్తుపల్లి, ఖమ్మం జిల్లాలో నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొని తమ బిడ్లు సమర్పించాలని కోరారు. పరిపాలనా లేదా ఇతర అనివార్య కారణాల వల్ల వేలం ప్రక్రియలో మార్పులు లేదా రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే, వేలాన్ని రద్దు చేసే పూర్తి అధికారం కమాండెంట్, 15వ పటాలముకు ఉంటుందని, ఈ విషయంలో కమాండెంట్ నిర్ణయమే తుది నిర్ణయమని తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లను87126575289701198123 సంప్రదించాలని తెలిపారు.

# కిష్టారం ఓసీ నూతన పిట్ సెక్రటరీగా షణ్ముఖ చారి



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ (ఓసీ) నూతన పిట్ సెక్రటరీగా షణ్ముఖ చారిని నియమించినట్లు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ మేనేజర్ రామకృష్ణకు షణ్ముఖ చారిని పరిచయం చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, కిష్టారం ఓపెన్ కాస్ట్ ఉద్యోగులతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి షణ్ముఖ చారి కృషి చేయాలని సూచించారు. అలాగే యాజమాన్యంతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకుని, ముందుకు సాగాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు నాగ ప్రకాష్, మురళీకృష్ణ, జేవీఆర్ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కేడం కోటేశ్వరరావు, ఇక్బాల్, రాజశేఖర్, శ్రీను ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు 50

# వేల రూపాయలు విలువైన బల్లాలు బహుకరణ

**– వేటూరి సుధాకర్ రావు**



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మద్దులపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఏటుకూరి సుధాకర్ రావు రూ.50 వేల విలువైన బల్లలను బహుకరించారు. పాఠశాలలో విద్యార్థులు బల్లలు లేక నేలపై కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని ప్రధానోపాధ్యాయురాలు సుజాత గ్రామ పెద్ద ఏటుకూరి సుధాకర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన మానవతా దృక్పథంతో రూ.50 వేల వ్యయంతో కొత్త బల్లలను కొనుగోలు చేసి శనివారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో బల్లలను పాఠశాలకు అందించారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సౌకర్యాలు కల్పించినందుకు ఏటుకూరి సుధాకర్ రావుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, 17వ వార్డు కౌన్సిలర్ గొడ్డు గొర్ల కృష్ణకుమారి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురు నారాయణ, అంజయ్య, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు రోశయ్య: ఎంపీడీవో పద్మ



**కారేపల్లి, జూలై 4, ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పరిపాలనా దక్షుడు, భాష కోవిదుడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో. బి.పద్మ, ఎంపీఓ మల్లెల. రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి,ఆర్థిక క్రమశిక్షణ,పారదర్శక పరిపాలనకు భాష కోవిదుడు కొణిజేటి రోశయ్య విశేష ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన ఆయన రాజకీయ జీవితం నిజాయితీ,నిబద్ధత,విలువలతో కూడిన ఆదర్శప్రాయమైనదని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, నేటి ప్రజాప్రతినిధులు, యువత ఆయన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, బి.కోటేశ్వరరావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంద, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 93వ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ రెహనా కమల్ హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా పనిచేశారని, శాసనసభ్యుడు, పార్లమెంట్ సభ్యుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా, అత్యున్నత పదవులు చేపట్టి, తన పరిపాలన స్వీయ పరిపాలనగా మార్చారని తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 15వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, మంచి పరిపాలన అందించారని, అలాంటి మహానుభావుడు ఉండటం గొప్పతనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దూదిపాల రాంబాబు, జగన్నాథం శ్రీనివాసరావు, విరివాడ అపర్ణ నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బీఎల్‌ఓలకు యాప్‌పై అవగాహన సదస్సు



**టేకులపల్లి, జూలై 04,ప్రజాజ్యోతి:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలకు శనివారం ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్ రైతు వేదికలో అవగాహ న,శిక్షణ సదస్సు నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో)రవీంద్రనాథ్, ఫీల్డ్ లెవల్ ట్రైనీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో



ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ,ఫారాలను సక్రమంగా నింపే విధానం, అలాగే బీఎల్ఓ యాప్‌లో సమాచారాన్ని డిజిటలైజ్ చేసే ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. బీఎల్ ఓలు విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన అధికారులు, వారు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ యాప్ వినియోగంపై ప్రాక్టికల్‌గా శిక్షణ అందించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి, ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా సేకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రం, ఐదుగురు సూపర్వైజర్లు, 45 మంది బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

### నూతన ఎస్ఐ తిరుపతిని మర్యాదపూర్వకంగా

# కలిసిన నంగారా భేరి ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



**టేకులపల్లి, జూలై04,ప్రజాజ్యోతి:** నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో టేకులపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కె. తిరుపతిని శనివారం మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కు, ప్రజా సమస్యల సత్వర పరిష్కారాని కి పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచే యాలని కోరారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను అమలు చేస్తూ, పోలీసులు––ప్రజల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్యా లాలు నాయక్, మండల అధ్యక్షుడు మూడ్ హుస్సేన్ నాయక్‌తో పాటు సమితి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

### సింగరేణి అధికారుల రిలే

# నిరాహార దీక్షలు వేరమింప జేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జులై 4 (ప్రజా జ్యోతి)** గత 6 రోజులుగా సింగరేణి ఇల్లందు ఏరియాలో అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం ఆరవ రోజు దీక్షలో డిప్యూటీ మేనేజర్ ఆర్. వెంకటేశ్వర్లు, డివై ఎస్ఈ నరసింహారావు, జెఓఇ అండ్ యం బండి రాము లు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించి అధికారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తున్నారని, వారి సమస్యలు త్వరగా పరిష్కారం కావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పీఆర్‌పీ, పే స్కేల్ తదితర సమస్యలపై



ప్రభుత్వం, సంబంధిత యాజమాన్యం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు. సింగరేణి చరిత్రలో అధికారులు నిరాహార దీక్షలు చేపట్టడం ఇదే తొలిసారని, ఈ పరిస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. అధికారుల డిమాండ్లను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏరియా జియం వీసం కృష్ణయ్య లు దీక్షలో పాల్గొన్న అధికారులకు నిమ్మరసం తాగించి రిలే నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బాలాజీ స్వామివారి కల్యాణం

**– దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు – అన్నప్రసాద వితరణ నిర్వహించిన దాతలు**



**అన్నపురెడ్డిపల్లి, జూలై 4 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఈ శనివారం కూడా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవాన్ని



వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని కల్యాణోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. ఈ వారపు కల్యాణ సేవను కొత్తగూడెం వాస్తవ్యులు మేదరి ప్రశాంత్, నిఖిల దంపతులు నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. అలాగే ఏరుగట్ల వాస్తవ్యులు పుల్లయ్య కుమార్తె దంపతులు స్వామివారి కల్యాణ సేవను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సేవలు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి స్వామివారి ఆశీర్వచనాలు అందించారు.–

### వేము రత్నాకర్‌ను

# సత్కరించిన కూసంపూడి



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి)** పి.ఆర్.టి.యు మండల మాజీ అధ్యక్షులు –వేము రత్నాకర్,తన ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీకాలం పూర్తయి,విరమణ పొందినారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, కూసంపూడి మహేష్ వారి స్వగృహానికి వెళ్లి,ఆ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అందరికి ఆదర్శంగా నిలిచారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, భగవంతుడు వారికి అష్టైశ్వర్యాలు,ఆరోగ్యాన్ని ఇవ్వాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, గుండ్ర రఘు, అద్దంకి అనిల్ తదితరులున్నారు.

### నూతన కోర్టు నిర్మాణ

# పనులను వేగవంతం చేయాలి



**ఇల్లందు, జులై 4 (ప్రజా జ్యోతి)** ఇల్లందులో నూతన సబ్ కోర్టు, నూతన కోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ హైకోర్టు ( అడ్మినిస్ట్రేటివ్ అండ్ పోర్టు పోలియో) జడ్జి జె శ్రీనివాసరావు ను శనివారం ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఇల్లందులోని కోర్టులో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. స్పందించిన తెలంగాణ హైకోర్టు ( అడ్మినిస్ట్రేటివ్ అండ్ పోర్టు పోలియో) జడ్జి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని పేర్కొన్నట్లు భూక్యా రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ నవీన్ కుమార్, కోశాధికారి బన్సీలాల్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**– రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం యువతకు స్ఫూర్తి – ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**





**చర్ల, జూలై 04:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుతూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీమల మర్రి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జెడ్పీటీసీ సభ్యునిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి తన కృషి, పట్టుదల, ప్రజాసేవ పట్ల అంకితభావంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆయన జీవితం నిరూపిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, పారదర్శక పాలన, సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో తొలి ముద్ద కార్యక్రమం ద్వారా చిన్నారులకు అల్పాహారాన్ని కూడా ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా చర్ల మండలంలో చేపట్టనున్న పలు రహదారి అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. సత్యనారాయణపురం ––కలివేరు–– పెద్దపల్లి––ముమ్మిడివరం––లింగాల ఆర్ అండ్ బీ రహదారి 9 కిలోమీటర్ల మేర రూ.18 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దోచినపల్లి నుంచి రైస్‌పేట, లక్ష్మీకాలనీ, దేవానగరం వరకు ఐదు కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రహదారికి రూ.10 కోట్లు అని , ఈతవాగుపై నిర్మించనున్న లో–లెవల్ వంతెనకు గిరిజన సంక్షేమ నిధుల ద్వారా రూ.2 కోట్లు కేటాయించగా, టెండర్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. అలాగే గుంపెనగూడెం––లింగాపురం బీటీ రహదారికి రూ.2 కోట్లు, కలివేరు–– బత్తినపల్లి బీటీ రహదారికి రూ.1.5 కోట్లుతో నిర్మాణ పనులు మొదలు కానున్నట్లు తెలిపారు. చర్ల మార్కెట్ కమిటీ ఆర్చి నుంచి సాయిబాబా ఆలయం వరకు బీటీ రహదారి మరమ్మతులకు రూ.2 కోట్ల నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. కొన్ని పనులకు టెండర్లు పూర్తికాగా, మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. చర్ల మండల పరిధిలో 67 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పీపీపీ విధానంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులను జార్ఖండ్‌కు చెందిన సంస్థ దక్కించుకుందని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం యువతకు ఆదర్శమని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన విశేష పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి:ఏజీఎం వెంకట్ రెడ్డి

రంగారెడ్డి జూలై 4 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీ చైతన్య పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం వెంకట్ రెడ్డి అన్నారు.







శనివారము గాయత్రి నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో హరితోదయ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు. పర్యావరణ రక్షణ పై విద్యార్థులకు చక్కని సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ కృష్ణ , గాయత్రి నగర్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి గీత , డీన్ వేణుగోపాల్ , ఏవో భాస్కర్ , సీసీఈ ఇంచార్జ్ గౌసియా , ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## జూలై 20నుంచి సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

కీలక అంశాలపై అర్థవంతమైన చర్చలు, సమగ్ర చర్చోపచర్చలు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశముండగా దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, ఇతర సమకాలీన అంశాలపై కూడా ఇరు సభల్లో విస్తృతంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా వివిధ ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశముంది. ఇటీవలి పరిణామాలు, దేశీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా తన కీలక విధానాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ముందు ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు, చర్చలు జరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాల సమావేశాల్లో ఎన్డీఏ ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన కూడా ఉండొచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

పదవికి శనివారం రాజీనామా చేశారు. అంతేకాదు.. పార్టీలో తనకు కేటాయించిన అన్ని పదవులకు కూడా ఆమె రాజీనామా చేశారు. మొన్నటి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే చంద్రిమా భట్టాచార్యను జూన్ మొదటి వారంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. పదవిలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ఆమె తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకుంది. తమదే అసలైన టీఎంసీ అని ప్రకటిస్తూ ఓ సమావేశం కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రితబ్రతతో పాటు ఫిర్హాద్ హకీమ్, జావేద్ ఖాన్, సందీపన్ సాహా, అఖ్రుజమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామైన ప్రజానాయకుడు మన రేవంత్

నాగర్‌కర్నూలు,జూలై4(ప్రజాజ్యోతి): తనను ఆదరించిన ప్రజల దీవెన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామార్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

# ఒకవైపు ఉద్యమం... మరోవైపు విధి నిర్వహణ..!

- ఆరో రోజుకు చేరిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు
- పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ, పదోన్నతుల కోసం కొనసాగుతున్న పోరాటం
- రోజువారీగా అధికారులు దీక్షల్లో... మిగిలినవారు విధుల్లో యథావిధిగా..
- సింగరేణి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు తీసుకెళ్తున్న అధికారులు..
- భట్టి విక్రమార్క ప్రకటనపై ఆశలు పెట్టుకున్నా... ఎలాంటి స్పష్టత లేక నిరాశ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 4, ప్రజాజ్యోతి : పే అప్‌గ్రేడేషన్ అమలు, పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిల చెల్లింపు, పారదర్శక పదోన్నతులు తదితర డిమాండ్ల సాధన కోసం సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. 137 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా అధికారులు ఉద్యమబాట పట్టడం ఒకవైపు చర్చనీయాంశంగా మారగా, మరోవైపు సంస్థ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా విధులను యథావిధిగా నిర్వహించడం ఈ ఉద్యమానికి ప్రత్యేకతగా నిలుస్తోంది. సాధారణంగా ఉద్యోగ సంఘాల ఆందోళనలు ఉధృతమైతే కార్యాలయాల పనితీరుపై ప్రభావం కనిపించడం సహజం. అయితే సింగరేణి అధికారుల ఉద్యమంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రతిరోజూ విడుదలవారీగా కొందరు అధికారులు మాత్రమే రిలే నిరాహార దీక్షల్లో పాల్గొంటుండగా, మిగిలిన అధికారులు గనుల నిర్వహణ, ఉత్పత్తి, భద్రత, ప్రాజెక్టుల పర్యవేక్షణ, సాంకేతిక, పరిపాలనా విధులను యథావిధిగా నిర్వహిస్తున్నారు. సంస్థ పనితీరుకు ఎలాంటి ఆటంకం కలగకుండా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారుల వాదన ప్రకారం, తమ ఉద్యమం సింగరేణికి వ్యతిరేకంగా కాదని, సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులకు రావాల్సిన న్యాయమైన హక్కుల సాధన కోసమేనని చెబుతున్నారు. అందుకే ఒకవైపు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూనే, మరోవైపు సంస్థ ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొంటున్నారు. సింగరేణి అభివృద్ధి, ఉత్పత్తి, పరిపాలనపై తమ నిబద్ధత ఎప్పటికీ కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, శుక్రవారం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నిర్వహించిన సింగరేణి సమీక్ష అనంతరం జరిగిన మీడియా సమావేశంపై అధికారులు ఆశలు పెట్టుకున్నారు. పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిలు, పదోన్నతుల వంటి పెండింగ్ అంశాలపై ఏదైనా సానుకూల ప్రకటన వెలువడుతుందనే ఆశాభావంతో ఎదురు చూశారు. అయితే ఆ మీడియా సమావేశంలో అధికారుల డిమాండ్లపై ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో ఉద్యమంలో పాల్గొంటున్న అధికారుల్లో కొంత నిరాశ వ్యక్తమైనట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. అయినప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే అధికారుల రిలే నిరాహార దీక్షలకు పలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. దీంతో ఈ ఉద్యమం క్రమంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. యాజమాన్యం చర్చలకు ముందుకొచ్చి పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిలు, పదోన్నతుల అంశాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. న్యాయమైన డిమాండ్లపై సానుకూల హామీ లభించే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. ఒకవైపు హక్కుల సాధన కోసం రాజీపడకుండా ఉద్యమం కొనసాగిస్తూనే, మరోవైపు సింగరేణి కార్యకలాపాలు ఎక్కడా దెబ్బతినకుండా విధులను నిర్వర్తించడం ప్రస్తుతం అధికారుల ఉద్యమంలో ప్రత్యేకంగా కనిపిస్తున్న అంశంగా మారింది. ఇదే అంశం సింగరేణి వర్గాల్లోనూ చర్చకు దారితీస్తోంది.

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

మొదటిపేజీ తరువాయి..

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40–50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25–26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసరమైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని రిఫైనరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇర పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర రిఫైనరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.



## కవితకు ఎన్నికల సంఘం షాక్

మొదటిపేజీ తరువాయి..

ను మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సంచలనంగా మారిన కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' సంక్షిప్త నామంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఇఅఎ) పంపిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. పార్టీ పేరు మార్చుకోవాలంటూ ఈసీ పంపిన నోటీసులపై పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం లేఖ తమకు అందిందని, వారు లేవనెత్తిన రెండు ప్రధాన అభ్యంతరాలకు తాము ఇప్పటికే పూర్తిస్థాయిలో చట్టపరమైన సమాధానాలు ఇచ్చామని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ సంక్షిప్త నామం ఎప్పటికీ 'టిఆర్ఎస్ మాత్రమేనని ఆమె తేల్చి చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించినట్లుగా తాము కొత్త పేర్లు గానీ, ప్రత్యామ్నాయ సంక్షిప్త నామాలు గానీ ఇచ్చే ప్రసక్తే లేదని కవిత మీడియా ముఖంగా కుండబద్దలు కొట్టారు. ప్రజా క్షేత్రంలో ఇప్పటికే 'టిఆర్ఎస్ పేరుతో తాము దూసుకుపోతున్నామని, ఈ తరుణంలో వెనక్కితగ్గే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈసీ తమ వివరణను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే, దీనిపై అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేయడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు.

పిలుపునిచ్చారు. భారత్ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కొత్త పార్టీని స్థాపించి, తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రాజేసేలా 'టిఆర్ఎస్ ' అనే సంక్షిప్త నామాన్ని ఎంచుకున్నారు. గతంలో తన తండ్రి కేసీఆర్ నేతృత్వంలో కొనసాగిన పాత పేరును గుర్తుచేసేలా ఉండటంతో ఈ పేరు ప్రజల్లోకి వేగంగా దూసుకెళ్లింది. అయితే, టెక్నికల్ మరియు లీగల్ అభ్యంతరాల నేపథ్యంలో ఈసీ నుంచి 15 రోజుల గడువుతో నోటీసులు రావడం, దానికి కవిత ధీటుగా బదులివ్వడం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామం కవిత రాజకీయ ప్రస్థానానికి ఒక సవాల్‌గా మారినప్పటికీ, ఆమె దీనిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967